జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 13 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 217 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: అమావస్య - 21:20:56 వరకు నక్షత్రంహస్త - 21:42:57 వరకు కరణంచతుష్పాద - 09:25:49 వరకు, నాగవ - 21:20:56 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 22:01:52 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## చికిత్స చార్జీలను స్పష్టంగా ప్రదర్శించాలి

ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు

వైద్య సేవల్లో పారదర్శకత పెంచేలా ప్లాన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్లు తమ వద్ద అందించే వైద్య సేవలకు వసూలు చేసే చార్జీలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని కేంద్ర

మిగతా 2లో..

## ఈ కార్ రేసింగ్ కేసులో నా పేరు తొలగించండి

ఏసీబీ కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు

హైదారాబాద్, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణలో నిధుల మళ్లింపు, అవకతవకలు

మిగతా 2లో..



'రాహుల్ గాంధీ వర్సెస్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా' పేరుతో దాఖలైన ఈ సంయుక్త పిటిషన్‌కు విపక్షాల అగ్రనేతలు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్ తదితరులు ఈ న్యాయ పోరాటంలో భాగమయ్యారు. ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్ణయాలను రద్దు చేయాలని వారు కోరారు. విపక్షాలు దాఖలు చేసిన పిటిషన్‌లో ఎన్నికల సంఘం ఎదుట 10 కీలక డిమాండ్లను ఉంచారు. జూన్ 24, 2025 నుంచి ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అధికారిక ఫైళ్లు, నిమిషాల నివేదికలు, ఈసీనెట్, ఈఆర్‌ఓనెట్ యాక్సెస్ లాగ్‌లను కోర్టుకు సమర్పించాలని ఆదేశించాలని కోరారు. 2023 నాటి ప్రధాన ఎన్నికల కమిషనర్ చట్టంలోని సెక్షన్ 18 ప్రకారం ఈ నిర్ణయాల చట్టబద్ధతను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

## గోబ్యాక్ ఉద్యమమే దేశాన్ని

# కాపాడబోతుంది

- వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే బీజేపీ అంచనా
- వ్యతిరేకుల ఓట్లను బీజేపీ తొలగించే కుట్రలు చేస్తోంది
- అధికారాన్ని పదిలం చేసుకొనేందుకు ఈడీ అస్త్రం
- ఇప్పుడు ఎస్ఐఆర్ అనే ఆయుధాన్ని ప్రయోగించింది
- కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు
- ఢిల్లీ నిరసన ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎస్ఐఆర్ ప్రక్రియపై తీవ్రస్థాయిలో విమర్శలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్!



న్యూఢిల్లీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు చేపట్టిన ర్యాలీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు వరకు నిర్వహించాలని తలపెట్టిన ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఎన్నికల సంఘం పనితీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ చేపట్టిన ఈ ఆందోళన ఢిల్లీలో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఢిల్లీ వీధుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర నిరసనకారులతో కలిసి రేవంత్ రెడ్డి నడిచారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ సీఈసీపై ఆరోపణలు చేశారు. జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడంతో దేశ

మిగతా 2లో..

# దిగిపోవాల్సిందే

## జ్ఞానేశ్ కుమార్‌ను మోదీ కాపాడుతున్నారు

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- ఓట్ల చోరీపై నిరసన ఒక ప్రజా ఉద్యమంగా మారింది
- ఈసీకి, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 'చలో ఢిల్లీ' చేపడతాం
- ప్రజాస్వామ్య హత్య చేయడంపై సీజేఐకి లేఖరాశాం
- ఓటు చోరీకి సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహకరిస్తున్నారు
- కూటమి ఆందోళనకు ప్రజలు మద్దతు ఇస్తున్నారు
- కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- సుప్రీంకోర్టుకు ఇండీ కూటమి నేతల భారీ ర్యాలీ
- కూటమి ర్యాలీలో తొక్కిసలాట.. నేతలపై లాఠీఛార్జ్
- సుప్రీంకోర్టులో అధికారికంగా పిటిషన్ దాఖలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని నరేంద్ర మోదీ కాపాడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సుప్రీంకోర్టు వరకు ఇండియా కూటమి చేపట్టే పాదయాత్ర ఈ విషయాన్ని దేశం ముందు ఉంచుతుందని అన్నారు. ఓట్ల చోరీ ఆరోపణలు, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన గత నాలుగైదు రోజులుగా ఢిల్లీలో ఒక ప్రజా ఉద్యమంగా మారిందని తెలిపారు. గత 10-13 ఏళ్లుగా జరుగుతున్న ఈ ప్రతిఘటన, ఇప్పుడు ఒక పెద్ద ఉద్యమంగా మారుతోందన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కన్నాట్ ప్లేస్ నుంచి సుప్రీంకోర్టు వరకు ఇండియా బ్లాక్ పాదయాత్ర చేపట్టే ముందు దేశ రాజధాని ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన

మిగతా 2లో..

## కోర్టు పరిశీలన అంశాలపై సమావేశం నిర్వహించలేం

అలా నిర్వహించడం న్యాయ నైతికతకు విరుద్ధం

ఖర్గే, రాహుల్ గాంధీకి జస్టిస్ సూర్యకాంత్ లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఈసీ విషయంలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున లేవనెత్తాలనుకున్న సమస్యలపై విచారణ ఇప్పటికే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఒక విషయంపై పిటిషన్ పరిశీలనలో ఉన్నప్పుడు దాని గురించి ఇతరులతో చర్చించడం రాజ్యాంగం ప్రకారం అధికార విభజన సూత్రానికి,

మిగతా 2లో..



## ఆర్థిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

స్థూల ఆర్థిక స్థిరత్వంపై పరిశోధనకు గానూ గుర్తింపు

రాబర్ట్ ఇ హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్‌కు వరించిన నోబెల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): ఆర్థిక శాస్త్రంలో 2026 నోబెల్ బహుమతిని అమెరికా ఆర్థికవేత్తలు రాబర్ట్ ఈ. హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్‌కు ప్రకటించారు. స్థూల ఆర్థిక వ్యవస్థలో ఒడుదొడుకులను నియంత్రించేందుకు ఉపయోగపడే నమూనాల రూపకల్పనకు అవసరమైన సూక్ష్మ ఆర్థిక పునాదులపై వారు చేసిన పరిశోధనకు ఈ పురస్కారం దక్కింది. స్టాక్‌హోమ్‌లోని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సోమవారం ఈ విషయాన్ని ప్రకటించింది. రాబర్ట్ ఈ. హాల్ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో

మిగతా 2లో..



## ముగిసిన జంతర్ మంతర్

# శకం..

- అధికారిక నిరసన ప్రదేశాల జాబితాలో జంతర్ మంతర్
- నిరసన ప్రదర్శనలకు వేదిక కాదని ఢిల్లీ పోలీసులు వెల్లడి
- నిరసన వేదికల జాబితా నుంచి తొలగిస్తూ కీలక నిర్ణయం
- బదులుగా మరో మూడు ప్రాంతాలను సూచిస్తూ నిర్ణయం
- జంతర్ మంతర్ దశాబ్దాలుగా నిరసనలకు ఇకపై చెల్లుచీటీ
- ఎన్నో చారిత్రక పోరాటాలకు వేదికైన జంతర్ మంతర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాల విషయంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఇప్పటివరకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు తమ ఆందోళనలు చేపట్టేందుకు ఉపయోగించిన జంతర్ మంతర్ ఇకపై అధికారిక నిరసన వేదికల జాబితాలో ఉండదు. ఢిల్లీ పోలీసులు తాజాగా జారీ చేసిన కొత్త ఉత్తర్వుల ప్రకారం, నిరసనల కోసం మూడు ప్రత్యామ్నాయ ప్రాంతాలను గుర్తించారు. కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసిన కమిటీ చేసిన సిఫార్సుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ పోలీసుల స్టాండింగ్ ఆర్డర్ నంబర్ ప్రకారం.. రామ్‌లీలా మైదాన్,

మిగతా 12లో..



## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?

- రైతులు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా?
- సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారు
- కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే
- కోట్ల మంది అవసరాలపై పట్టింపు లేదు
- విద్యుత్ ఒప్పందం ఎందుకు చేసుకోలేదు
- బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు




హైదారాబాద్, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్

మిగతా 12లో..

## త్వరలోనే కరువు మండలాల

# ప్రకటన

- రాష్ట్రంలో తీవ్రంగా ఏర్పడ్డ ఎల్‌నినో పరిస్థితులు
- రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేయొద్దు
- ఎల్‌నినో ప్రభావం వల్ల తగ్గిన ఈ ఏడాది వర్షపాతం
- రాష్ట్రంలో నీటి లభ్యత గణనీయంగా తగ్గుతుంది
- అవసరాల దృష్ట్యా నీటిని పొదుపుగా వినియోగించాలి
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి
- ప్రత్యామ్నాయ పంటలను సాగుచేయాలని సూచన
- రైతు నేస్తం కార్యక్రమంలో భట్టి వీడియో కాన్ఫరెన్స్



హైదారాబాద్, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): తెలంగాణా రాష్ట్ర రైతాంగానికి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల రైతులతో రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన మంత్రులు రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రబీ సీజన్‌లో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేయవద్దని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా

మిగతా 12లో..

## సౌదీ అరేబియాపై హౌతీల భీకర దాడి

సౌదీ ఎయిర్‌పోర్ట్‌లపై వరుస దాడులు

మిస్సైళ్లు, డ్రోన్లతో విరుచుకుపడ్డ హౌతీలు




దమ్మామ్, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): సౌదీ అరేబియాపై హూతీ రెబల్స్ దాడులు ఆగడం లేదు. సౌదీలోని ప్రధాన విమానాశ్రయాలపై వరుస దాడులు చేస్తోన్న హూతీలు, తాజాగా దమ్మామ్‌లోని కింగ్ ఫహాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపై క్షిపణులతో విరుచుకుపడ్డారు. కీలక ఏవియేషన్ హబ్‌గా ఉన్న ఈ విమానాశ్రయంపై అర్ధరాత్రి హూతీ రెబల్స్ దాడులు జరిపారు. అయితే ఈ దాడికి సంబంధించిన నష్టం వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అటు రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై మరోసారి దాడి చేశారు. తాజా దాడిలో ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించగా, మరో 11 మంది గాయపడినట్లు

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఆందోళనలకు సరైన మూలాలేంటి?

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కొద్ది రోజులుగా ఈ సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, ఇతర ప్రతిపక్ష పార్టీలు సహా కాక్రోచ్ జనతా పార్టీ , ఇతర పౌర సమాజ సంఘాలు నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఇండీ కూటమి ఎంపీలు ఆందోళన చేపట్టారు. మొదట ఓ హోటల్‌లో సమావేశమైన నేతలు, తర్వాత బస్సుల్లో ఎన్నికల సంఘం కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని అవమానిస్తోందని ఆరోపించారు. ఈసీ అరాచకాలను దేశం మొత్తం ప్రచారం చేస్తామన్న ఆయన, కేంద్ర ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గేది లేదని తెలిపారు. జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదన్న రాహుల్, ఆయన రాజీనామా చేసేవరకూ పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తనపై పెట్టే కేసులను పతకాలుగా భావిస్తానని తెలిపారు. అయితే ఈ నిరసనల వెనుక కేవలం ఎన్నికల సంస్థ పైనేనా లేక మరో ఉద్దేశ్యం ఏదైనా ఉందా అన్న కోణంలో పలువురికి అనుమానాలకు తావిస్తుంది. ఉద్యోగాలు, ఇతర అంశాల విషయంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఒక్కసారిగా వచ్చినవి కావు. ఇవి గత 10-15 ఏళ్లుగా, అంతకంటే ముందు నుంచే ఉన్నాయి. కానీ ఇప్పుడు వరుసగా ఆందోళనలు జరుగుతున్నాయి. యువత కోణంలో మార్పే, ఏం మారింది? లేదా ఇప్పుడు ఏం మారుతోంది? దీనికి సమాధానంగా "మీకు లేదా దేశానికి ఎదురవుతున్న అతి పెద్ద సమస్య ఏంటి?" అనే ప్రశ్న గత 30-35 ఏళ్లుగా నిర్వహిస్తున్న సర్వేల్లో తప్పకుండా అడుగుతారని సంజయ్ కుమార్ చెప్పారు. ప్రతి సర్వేలోనూ నిరుద్యోగం ప్రధాన సమస్యగా కనిపిస్తుందని ఆయన చెబుతున్నారు. "ఉద్యోగాలు లేకపోవడమే పెద్ద సమస్య" అని యువత చెబుతుందని ఆయన అన్నారు. అందుకే, దిల్లీతోపాటు దేశంలోని వివిధ నగరాల్లో ఇంత పెద్ద ఎత్తున నిరసనలు ఒక్కసారిగా మొదలయ్యాయని చెప్పడం సరైనది కాదంటున్నారు సంజయ్ కుమార్. యువత మాత్రమే కాదు, వివిధ రంగాల్లో పని చేస్తున్నవారు, సాధారణ ప్రజల్లో కూడా ప్రభుత్వం తమ మాట వినడం లేదనే భావన పెరుగుతోందని సంజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. దీని ఫలితంగానే దిల్లీతోపాటు ఇతర నగరాల వీధుల్లో ప్రజా ఆగ్రహం కనిపిస్తోందని ఆయన అంటున్నారు. అయితే అధికార బీజేపీకి చెందిన ప్రొఫెసర్ గౌరవ్ వల్లభ్ మాత్రం వేరే అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కొన్ని సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వం వాటిని విన్నదని, అంగీకరించిందని చెప్పారు. నిజమైన సమస్యల పరిష్కారం కోసం ఒక శక్తివంతమైన కమిటీని ఏర్పాటు చేసి, వాటిని పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. దీంతోపాటు, కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల అసంతృప్తిని తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని కూడా ఆయన అన్నారు. "ఇది భారత యువత. వాళ్లకు అన్ని విషయాలూ తెలుసు. వారు తప్పుదారి పట్టరు. దేశ అభివృద్ధిని అడ్డుకోవాలనుకునే వారి విషయంలో, అలాంటి భావజాలం కలిగిన వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి" అని అభిప్రాయపడ్డారు. పరిస్థితులు మారుతున్నట్లు కనిపిస్తున్నాయని, అటల్ బిహారీ వాజ్‌పేయీ కాలం నుంచి మధ్యతరగతి వర్గం బీజేపీకి బలమైన మద్దతుదారుగా ఉన్నా, ఇప్పుడు ఆ వర్గంలో అసంతృప్తి కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకురాలు నీర్జా చౌధరి అంటున్నారు. నరేంద్ర మోదీ ఒక ప్రత్యేక రాజకీయ శక్తిగా నిలిచినా, ఇప్పుడు రాజకీయంగా ఒక కీలక మలుపు దగ్గరపడుతున్నట్లు అనిపిస్తోందని ఆమె తెలిపారు. ఓటు హక్కు కోల్పోతే, లేదా వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిస్తే, పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లభించే ప్రయోజనాలు కూడా అందకపోతాయనే భయం ఉందని, ఇది ప్రజలకు పెద్ద ఆందోళనగా మారిందని ఆమె చెబుతున్నారు. "నాకు సమస్యలు ఉన్నా, నాకు రావాల్సిన హక్కులు లేదా ప్రయోజనాలు అందకపోయినా, ఆ ప్రభుత్వాన్ని మార్చేందుకు నేను ఓటు కూడా వేయలేని పరిస్థితి వస్తుంది, ముఖ్యంగా సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాల్లో, ఓటు హక్కు విషయంలో ఏదో జరుగుతోందనే అనుమానం, ఆందోళన పెరుగుతోంది. ఇదే ప్రజలను కలవరపెడుతోంది" అని ఆమె అన్నారు. జంతర్ మంతర్‌లో జరుగుతున్న నిరసనలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, నిరసనకారులను అడ్డుకునే ప్రయత్నాలపై ప్రశ్నలు వస్తున్నాయి. ఒక ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి చర్యలు ఎంత వరకు సమంజసం? అయితే, ప్రతి యువకుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే పూర్తి హక్కు ఉందని గౌరవ్ వల్లభ్ అన్నారు. తమ సమస్యలను లేవనెత్తాలని, నిర్మాణాత్మక చర్చలు, వాదోపవాదాలు జరపాలని, తమ అభిప్రాయాలను చెప్పాలని సూచించారు. అలాంటి సూచనలను ప్రభుత్వం కూడా పరిగణలోకి తీసుకుని అమలు చేస్తుందని ఆయన చెప్పారు. "నేను ఎవరి గురించి ప్రత్యేకంగా వ్యాఖ్యానించడం లేదు. సీజేపీలో ఉండే యువతను కూడా నేను చెప్పేది ఒక్కటే. మీరు మీ ఆందోళనలను వ్యక్తం చేశారు. మేం మిమ్మల్ని పిలిచి మాట్లాడాం. ఇప్పుడు మీ వేదికను భారత్ వ్యతిరేక శక్తులు ఉపయోగించుకునేలా అనుమతించొద్దు" అన్నారు గౌరవ్ వల్లభ్. 'సర్' పై ప్రస్తుతం సుప్రీంకోర్టులో కూడా విచారణ జరుగుతోందని ఆయన చెప్పారు. అలాగే రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ఫిర్యాదులు వినేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని కూడా తెలిపారు. "ప్రతిరోజూ మధ్యాహ్నం భోజనం చేసి, కన్నాట్ ప్లేస్‌లోని ఖరీదైన హోటళ్లలో తిని రోడ్లపైకి వచ్చి అల్లర్లు సృష్టించడం సరైంది కాదు. రాజ్యాంగ సంస్థలను దూషించడం, వాటిని బలహీనపర్చే ప్రయత్నం చేయడం కూడా తప్పు. కానీ ఇవన్నీ ఎందుకు చేస్తున్నారు? వారికి రాజ్యాంగ సంస్థల పట్ల నిజమైన ఆసక్తి లేదు. వారు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచాలనుకుంటున్నారు" అని అన్నారు. రాజకీయ విశ్లేషకురాలు నీర్జా చౌధరి ఈ మొత్తం వ్యవహారాన్ని మరో కోణంలో చూస్తున్నారు. ఆమె అభిప్రాయం ప్రకారం, పరిస్థితులు మారుతున్నాయి. జూన్, జూలై నెలల్లో జరిగిన నిరసనలు, అలాగే జూలై 20న పార్లమెంట్ ముందు జరిగిన హింసాత్మక ఘటనల తర్వాత ప్రభుత్వంపట్ల ప్రజల్లో ఉన్న భయం క్రమంగా తగ్గుతున్నట్టు కనిపిస్తోందని అన్నారు. ప్రజలతోపాటు ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ కూడా ఈ ఉద్యమాలకు మద్దతుగా నిలుస్తూ ముందుకు వస్తోందని నీర్జా పేర్కొన్నారు. "రాహుల్ గాంధీ అరెస్టుకు కూడా సిద్ధంగా ఉంటూ, రోడ్లపై పడుకొని నిరసనలు చేస్తున్నారు. ఇతర ప్రతిపక్షాలు కూడా వీధుల్లోకి వచ్చి ఆందోళనల్లో పాల్గొంటున్నాయి" అని ఆమె అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు ప్రధాన శిబిరాలకు దూరంగా ఉన్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతా దళ్ కూడా ఈ ఉద్యమంలో చేరింది. అలాగే ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ పార్టీ కూడా ఇందులో భాగమైంది. "ఇలా ఒక్కో పార్టీ, ఒక్కో వర్గం చేరుతూ ఈ ఉద్యమం క్రమంగా పెద్దదవుతోంది" అని నీర్జా చౌధరి అన్నారు. అయితే సంజయ్ కుమార్ ఈ విషయాన్ని మరో విధంగా విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశాలు ప్రధాన చర్చగా ఉన్నప్పటికీ, ఎన్నికలు వచ్చే నాటికి ఇదే రాజకీయ పార్టీలు నిరసనల నుంచి దృష్టి మళ్లించి ఎన్నికల ప్రచారంపై దృష్టి పెడతాయని అంటున్నారు. ఎందుకంటే చివరకు పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. ఉత్తరప్రదేశ్, పంజాబ్ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఈ అంశాలు క్రమంగా వెనక్కి వెళ్లిపోతాయని, ఆ సమయంలో ఎన్నికలకు సంబంధించిన అంశాలే ప్రధాన చర్చనీయాంశం అవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపించి రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపిన వారిలో చాలా మంది బీజేపీ ఓటర్లు కూడా ఉండవచ్చు. కానీ పోలింగ్ రోజున ఒకే అంశాన్ని బేస్ చేసుకొని ఓటు వేసే పరిస్థితి ఉండకవచ్చు. వారి ముందు చాలా ముఖ్యమైన అంశాలు ఉంటాయి. కాబట్టి ఓటు వేయాల్సిన సమయంలో ఈ ఒక్క సమస్యను మాత్రమే కాకుండా ఇతర విషయాలు కూడా పరిగణలోకి తీసుకొని ఓటు వేయవచ్చు. ఏది ఏమైనా ఈ సమస్యకు త్వరగా పులిస్టాప్ పడాలని కోరుకుంటున్నారు.

# దిగిపోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేస్తోంది. ఎందుకంటే కేంద్రం, ప్రధాని మోదీ కలిసి సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడుతున్నారు. జ్ఞానేశ్ నేతృత్వంలోని ఈసీకి, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 'చలో దిల్లీ' చేపడతాం. అసలు దిల్లీని ఎందుకు జైల్లో పెట్టారు?. భారత ప్రజాస్వామ్యం, ఎన్నికల నిష్పక్షపాతాన్ని హత్య చేయడంపై మేము తీవ్ర ఆందోళనతో సీజేఐకి లేఖ రాశాం. సీజేఐ అందుకు స్పందించి పిటిషన్ దాఖలు చేయమని ఆదేశించారు. ఈరోజు ఇండియా బ్లాక్ నాయకులు, నేను కలిసి సుప్రీంకోర్టుకు వెళ్లి జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేస్తాం. ఓటు చోరీకి సీఈసీ జ్ఞానేశ్ సహకరిస్తున్నారు. తమ ఆందోళనకు ప్రజలు మద్దతు ఇస్తున్నారు. కచ్చితంగా 50 శాతం మంది పోలీసు సిబ్బంది మాకు మద్దతుగా నిలుస్తున్నారు. మేము చేస్తున్న పని సరైనదేనని, దీన్ని కొనసాగించాలని చెబుతున్నారని అన్నారు. దేశ రాజధాని దిల్లీలో విధించిన ఆంక్షలపైనా రాహుల్ ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలు



దిల్లీకి చేరుకోకుండా అడ్డుకుంటున్నారని, నగరాన్ని ఒక కోటలా మార్చేశారని ఆరోపించారు. దేశ రాజధాని నగరమైన దిల్లీ ఎందుకు దిగ్బంధనంలో ఉంది? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని భారత రాష్ట్రపతి ప్రతిపక్షాన్ని కోరారని అన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన తిరస్కరణ రాష్ట్రపతి భవన్ నుంచి కాకుండా ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి వచ్చిందని విమర్శించారు. దేశ రాజ్యాంగాన్ని యువత పవిత్రమైన గొంతుకగా అభివర్ణించారు. అలాగే పోలీసుల ఏర్పాటు చేసిన బారికేడ్లు, అణచివేత చర్యలను ఎదుర్కొనే విషయంలో ప్రజలు పట్టుదల ప్రదర్శించాలని కోరారు. 'మేము (విపక్ష కూటమి నాయకులు) రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశాము. ఓట్ చోరీ ఆరోపణలపై ఆధారాలు అందించమని స్వయంగా రాష్ట్రపతి మాకు చెప్పారు. మేము ఆ సాక్ష్యాలను సమర్పించబోతున్నాం. విపక్ష కూటమి ప్రజల ఆలోచనా విధానం కోసం పోరాడుతోంది. దేశ ప్రజల హృదయాలను గెలుచుకోవడం కోసం పోరాడుతున్నాం. ఇటువంటి భారత్ మీకు ప్రమాదకరమని ప్రజలకు చెబుతున్నాం. ఇటువంటి దేశం అంబానీకి, అదానీకి, మోదీకి, ధోబాల్‌కు అనుకూలంగా ఉండొచ్చు. అది దేశ ప్రజలకు, వారి పిల్లలకు ప్రమాదకరం. జ్ఞానేశ్ ఎందుకు రాజీనామా చేయడం లేదు?. జ్ఞానేశ్ కుమార్ మీ పరిస్థితి మాకు తెలుసు. మీకు రాత్రిపూట నిద్ర పట్టడం లేదు. కానీ చింతించకండి, మేము మిమ్మల్ని వదిలిపెట్టం'అని రాహుల్ విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలను రాహుల్ 'శివ తాండవం'తో పోల్చారు. ఈ ఉద్యమానికి ఎటువంటి అధికారిక ప్రణాళిక అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ నిరసన ఒక నిర్దిష్ట ప్రణాళికపై ఆధారపడి లేదని, ఇది వివిధ రూపాల్లో కొనసాగుతుందని అన్నారు. నిరసనకారులు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుల పట్ల అనుసరిస్తున్న విధానంలో ఉన్న వ్యత్యాసాలపై భద్రతా సంస్థల లోపలే ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడమే ఈ పాదయాత్ర లక్ష్యమని చెప్పారు.

కాగా సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ విపక్ష ఇండియా కూటమి దిల్లీలో చేపట్టిన 'చలో దిల్లీ – మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్ తదితర అగ్రనేతల నేతృత్వంలో వేలాది మంది కార్యకర్తలు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. కన్నాట్ ప్లేస్‌లోని బారాఖంబా జంక్షన్ నుంచి సుప్రీంకోర్టు వైపు సాగిన ఈ నిరసన ప్రదర్శనను భగవాన్ దాస్ రోడ్డు వద్ద పోలీసులు భారీ బారికేడ్లతో అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కాంగ్రెస్ నేత కన్హయ్య కుమార్ ఏకంగా బారికేడ్ల పైకెక్కి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, దిల్లీ పోలీసులు కుమ్మక్కై యువతను అణచివేస్తున్నారని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులు, మహిళలపై ఉద్దేశపూర్వకంగానే దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోవైపు, సీజేఐ సూచన మేరకు రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అధికారికంగా నమోదైంది. విపక్ష నేతలను నేరుగా కలిసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ వ్యవహారం ఇప్పటికే న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, అధికారికంగా పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు. అంతకుముందు కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన నేతలు బస్సులో కన్నాట్ ప్లేస్‌లోని బారాఖంబా జంక్షన్ బయలుదేరారు. విపక్షాల నిరసనల దృష్ట్యా దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ర్యాలీ సాగే మార్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బారాఖంబా జంక్షన్ నుంచి మండి హౌస్ వరకు భద్రతా బలగాలను భారీగా మోహరించి, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు ఇండీ కూటమి ఆందోళనల నేపథ్యంలో దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కీలక ప్రకటన చేసింది. భద్రతా కారణాల దృష్ట్యా దిల్లీలోని ఆరు కీలక మెట్రో స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను సాయంత్రం నాలుగు గంటల వరకు మూసివేస్తున్నట్లు వెల్లడించింది. నిరసనలు జరిగే మార్గంలో ఉన్న జన్‌పథ్, మండి హౌస్, బారాఖంబా రోడ్, సెంట్రల్ సెక్రటేరియట్, రాజీవ్ చౌక్, పటేల్ చౌక్ మెట్రో స్టేషన్లలో ప్రయాణికులు బయటకు వెళ్లడానికి, లోపలికి రావడానికి అనుమతించబోమని స్పష్టం చేసింది. అయితే ఈ స్టేషన్ల పరిధిలో మార్గాలు మారేందుకు ఉపయోగపడే ఇంటర్‌చేంజ్ సదుపాయం మాత్రం ప్రయాణికులకు యథాతథంగా అందుబాటులో ఉంటుందని డీఎంఆర్సీ తెలిపింది. ఇదిలా ఉండగా, ఓటర్ల జాబితా రూపకల్పనలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై కేరళం రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. దేశ చరిత్రలోనే తొలిసారిగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలంటూ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందింది. సర్ ప్రక్రియలో పెద్దఎత్తున అర్హులైన ఓటర్ల పేర్లు గల్లంతు అయ్యాయని ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదంటూ ఈ తీర్మానంలో తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తొలగించిన ఓటర్లందరికీ వెంటనే ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేసిన కేరళం అసెంబ్లీ, భవిష్యత్తులో ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీని పునరుద్ధరించాలని కోరింది. ప్రధానితో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ కమిటీలో ఉండేలా చట్ట సవరణ చేయాలని తీర్మానం ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా "ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది. రాజ్యాంగాన్ని, పౌరుల హక్కులను కాపాడేందుకే ఈ పోరాటం" అని కేరళం సీఎం సతీశన్ స్పష్టం చేశారు. మరోవైపు ఇండియా కూటమి ర్యాలీలో లాఠీఛార్జ్ జరిగింది. ర్యాలీలో ఉన్న వారు చల్లాచదరు కావడంతో తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో పలువురు నేతలు కింద పడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ నేతలకు స్వల్ప గాయాలయ్యాయి.

# గోబ్యాక్ ఉద్యమమే దేశాన్ని కాపాడబోతుంది



మొదటిపేజీ తరువాయి..

రాజధానిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించి భాజపాను వ్యతిరేకించే వర్గాల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నిరసనకారులు ఆరోపించారు. ముఖ్యంగా యువత, నిరుద్యోగులు, పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. ఈ వర్గాలు భాజపాకు వ్యతిరేకంగా ఉన్నందునే వారి ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణలు చేశారు.ఎన్నికల సంఘంలో జరిగిన తప్పులపై మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని, జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిని తొలగించే విషయంలో ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణే తమ నిరసన లక్ష్యమని వారు పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలు కాంగ్రెస్ నేతలు చేసినవే కాగా, వాటిపై సంబంధిత అధికారుల స్పందన ఈ కథనంలో ప్రస్తావించబడలేదు. బీజేపీ వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్‌ను టాస్క్ ఇచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా బీజేపీని వ్యతిరేకించేదని, యువత, నిరుద్యోగులు, పేదలు, ఇప్పుడు యువత, నిరుద్యోగులు, పేదల ఓట్లు తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్ చూస్తున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌లో తప్పులు జరుగుతున్నాయని మిగతా ఇద్దరు ఈసీలు వ్యతిరేకించారని, జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు బయటపడిందని విమర్శించారు. అలాంటి జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించేందుకు ప్రధాని మోదీకి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు.బీజేపీ వ్యతిరేకులైన దళితులు, ఆదివాసీలు, యువత, నిరుద్యోగుల ఓట్లను తొలగిస్తున్నారని సీఎం ఆరోపించారు. పేదలను ఓటు లేని నిరాయుధులుగా మార్చాలని బీజేపీ కుట్ర చేస్తోందని విమర్శించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జ్ఞానేశ్‌కుమార్ గోబ్యాక్ ఉద్యమమే దేశాన్ని కాపాడబోతుందని, దేశ మనుగడకు సంబంధించిన ఉద్యమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కోర్టు పరిశీలన అంశాలపై సమావేశం నిర్వహించలేం

మొదటిపేజీ తరువాయి..

న్యాయపరమైన ఔచిత్యానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. సీఈసీ జ్ఞానేశ్, ఈసీ, పలువురు విద్యార్థుల అక్రమ అరెస్టులు, మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు వంటి అంశాలపై వినతిపత్రం సమర్పించేందుకు ఖర్గే, రాహుల్ గాంధీ కోరిన సమావేశ అభ్యర్థనను తిరస్కరిస్తూ సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి నుంచి తనకు వచ్చిన అభ్యర్థనపై వీరిద్దరికి మెయిల్‌లో లేఖ పంపారు."న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడం అనుచితం. అలాగే, ఆయా అంశాలపై కోర్టులో భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పిటిషన్ దాఖలు చేయాలి. ముందుగా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఖర్గే, రాహుల్ పేర్కొన్న అంశాలు ఇప్పటికే భారత సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నాయి. కాబట్టి కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేయడం అనేది భారత రాజ్యాంగంలోని ప్రాథమిక స్వరూప సిద్ధాంతంలో అంతర్భాగమైన 'అధికార విభజన' సూత్రానికి పూర్తిగా విరుద్ధం అవుతుంది. అలాగే ఇది నైతిక విలువలు, న్యాయపరమైన ఔచిత్యానికి కూడా విరుద్ధం. అంతేకాకుండా ఇండియా కూటమి నేతలు తమ లేఖలో ప్రస్తావించిన అంశాలను పరిష్కరించడానికి భారత రాజ్యాంగం ప్రకారం సుప్రీం కోర్టుకు ఎటువంటి పాలనాపరమైన అధికారాలు లేవు. అయితే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఉన్న అధికార పరిధిని వినియోగించుకుంటూ భారత పౌరులపై ప్రభావం చూపే విషయాల్లోని ప్రధానాంశాలను పరిశీలించాల్సిన బాధ్యత మాపై ఉంది" అని ఖర్గే, రాహుల్‌కు పంపిన లేఖలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి సుప్రీంకోర్టు కట్టుబడి ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. చట్టపరమైన విధానాల ద్వారా ఎప్పుడైనా సరే ప్రాథమిక హక్కుల అమలును కోరే హక్కు విపక్ష నేతలకు ఉందన్నారు. ఇదే తరహా అంశాలకు సంబంధించిన కొన్ని పిటిషన్ల విచారణ మంగళవారం జరగాల్సి ఉందని తెలిపారు. సుప్రీంకోర్టులో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల మధ్య స్వయంగా (భౌతికంగా) హాజరై సీఈసీ, ఈసీకి వ్యతిరేకంగా పిటిషన్‌ను దాఖలు చేయవచ్చని, లేదంటే 'ఈ–ఫైలింగ్' విధానం ద్వారా ఏ సమయంలోని పిల్ దాఖలు చేయవచ్చని చెప్పారు. అటువంటి పిటిషన్‌ను చట్టప్రకారం సాధ్యమైనంత త్వరగా విచారిస్తామని తాను హామీ ఇస్తున్నానని లేఖలో స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, భారత ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించేందుకు అక్టోబర్ 12న సాయంత్రం 4– 5 గంటల మధ్య సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇండీ కూటమి నేతలు నిర్ణయించారు.

## ఈ కార్ రేసింగ్ కేసులో నా పేరు తొలగించండి

మొదటిపేజీ తరువాయి..

జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టి చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ చార్జిషీట్‌లో తనను ఏ-1 నిందితుడిగా పేర్కొనడాన్ని కేటీఆర్ సవాల్ చేశారు. ఈ కేసుకు తనకు ఎలాంటి సంబంధం లేదని తన పేరును ఈ జాబితాలో చేర్చారంటూ కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిందితుల జాబితా నుంచి తన పేరును పూర్తిగా తొలగించాలని కోర్టును కోరారు. కేటీఆర్ తరపున దాఖలైన ఈ డిశ్చార్జ్ పిటిషన్‌ను పరిశీలించిన నాంపల్లి ఏసీబీ కోర్టు, దీనిపై సమగ్ర కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ అధికారులను ఆదేశించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించి తదుపరి విచారణను ఈ నెల 30కి కోర్టు వాయిదా వేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందనేది ప్రధాన ఆరోపణ. కేబినెట్ అనుమతి లేకుండానే రూ.55 కోట్ల ప్రభుత్వ నిధులను యూకేకు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ) సంస్థకు బదిలీ చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏసీబీ దర్యాప్తు చేపట్టి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఈ ఆరోపణలను కేటీఆర్ పూర్తిగా తోసిపుచ్చారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులను తెచ్చిందని విమర్శించారు. ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా (ఏ1) పేర్కొన్నారు. ఈ కేసులో అప్పటి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ (ఏ2), హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి (ఏ3)లతో పాటు క్రీడా కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర రావు (ఏ4), ఎఫ్ఈవో ప్రతినిధి అల్బెర్టో లాంగో (ఏ5)లను కూడా నిందితులుగా చేర్చారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ ఇప్పటికే ఏసీబీ విచారణకు పలుమార్లు హాజరయ్యారు. నాంపల్లిలోని ఏసీబీ కోర్టులోనూ హాజరయ్యారు. గతంలో విచారణకు హాజరైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ చట్టాలపై ఉన్న గౌరవంతో విచారణకు వెళ్లానని ఆయన వివరించారు. తాజాగా ఈ కేసుపై డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు.

## చికిత్స చార్జీలను స్పష్టంగా ప్రదర్శించాలి

మొదటిపేజీ తరువాయి..

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. వైద్య సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు కేంద్రం సోమవారం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. ఆసుపత్రులలో చార్జీల ప్రదర్శనకు సంబంధించిన నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో సమీక్షించాలని, రోగులకు, వారి సహాయకులకు చార్జీల వివరాలు సులభంగా కనిపించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె తన లేఖలో కోరారు. చికిత్స ఖర్చులను పారదర్శకంగా ప్రదర్శించడం వల్ల రోగులు, వారి కుటుంబసభ్యులు వైద్యానికి అయ్యే వ్యయంపై ఒక అంచనాకు రాగలరని, తద్వారా ఆర్థికంగా ముందే ప్రణాళిక వేసుకోవడానికి వీలవుతుందని మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది. ఇది బిల్లింగ్ విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించి, వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని పేర్కొంది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్-2010, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (సెంట్రల్ గవర్నమెంట్) రూల్స్-2012 ప్రకారం, ఈ చట్టం వర్తించే రాష్ట్రాల్లోని వైద్య సంస్థలు అందించే అన్ని సేవలు, సౌకర్యాల చార్జీలను తప్పనిసరిగా ప్రదర్శించాలి. ఈ వివరాలను ఇంగ్లీషుతో పాటు స్థానిక భాషలో కూడా అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఆరోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, ఈ నిబంధనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి గుర్తు చేశారు. కేంద్ర చట్టం వర్తించని రాష్ట్రాలు కూడా తమ సొంత నిబంధనల ప్రకారం చార్జీల ప్రదర్శనను తప్పనిసరి చేయాలని సూచించారు. ఇదే సమయంలో భారత్‌లో చికిత్స కోసం వచ్చే విదేశీ రోగుల విషయంలోనూ పారదర్శకత పాటించాలని కేంద్రం కోరింది. మెడికల్ లేదా ఆయుష్ వీసాలపై వచ్చే వారికి అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రముఖంగా ప్రదర్శించేలా ఆసుపత్రులను ప్రోత్సహించాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. దీనివల్ల విదేశీ రోగులు సరైన నిర్ణయం తీసుకోవడానికి, ధరల విషయంలో ఫిర్యాదులు తగ్గించడానికి వీలవుతుందని, వైద్య రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

**బహిరంగ ప్రకటన**

నేను అనగా వరద శ్రీహరి శ్రీనివాస్ రావు తండ్రి జానకి రాములు వయస్సు; 46 సం.లు, వృత్తి బిజినెస్ నివాసం. సంజీవ్ నగర్, హైదరాబాద్ కు చెందిన నివాసిని. నా మనవి ఏమనగా నేను కంగ్టి మండలం సిద్దంగర్ గ్రామానికి చెందిన రచముల్ల నీరజ, భర్త రచముల్ల సురేష్ కుమార్ కు చెందిన వ్యవసాయ భూమిని ఎం. విశ్వనాథ్, వి.ఎస్.ఎన్ శ్రీనివాస్ రావు కొనుగోలు చేశారని తెలిపారు. వారు ఒక ప్రకటనలో పేర్కొంటూ..కంగ్టి మండలం సిద్దంగర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 93/ఆ/1/2లో 2.1000 గుంటలు, సర్వే నంబర్ 94/ఆ/2లో 2.000 గుంటలు కలిపి మొత్తం 4.1000 గుంటల విస్తీర్ణంలో ఉన్నట్లు కొనుగోలుదారులు తెలిపారు. సదరు భూమికి సంబంధించి ఎవరికైనా హక్కులు, అభ్యంతరాలు లేదా ఇతర చట్టపరమైన సమస్యలు ఉన్నట్లయితే తగిన ఆధారాలతో 6305950059, 9949414115 ఫోన్ నంబర్లను సంప్రదించి తెలియజేయగలరు.

## ఆర్థిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

మొదటిపేజీ తరువాయి..

ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మైఖేల్ వుడ్‌ఫోర్డ్ కొలంబియా యూనివర్సిటీలో రాజకీయ ఆర్థికశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. వీరి పరిశోధనలు ఆర్థిక వ్యవస్థలో వృద్ధి, మాంద్యం వంటి పరిస్థితులను ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకులు మరింత సమర్థంగా ఎదుర్కొనేందుకు తోడ్పడతాయి. ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకునే మార్పులను అర్థం చేసుకుని తగిన విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ అధ్యయనాలు కీలకంగా నిలుస్తాయి. ఆర్థిక శాస్త్రంలో ఈ పురస్కారాన్ని అధికారికంగా 'ఆల్ఫ్రెడ్ నోబెల్ స్మారకార్థం స్వెరిజెస్ రిక్స్‌బ్యాంక్ ఆర్థిక శాస్త్ర బహుమతి' అని పిలుస్తారు. స్వీడన్ కేంద్ర బ్యాంకు 1968లో దీన్ని ఏర్పాటు చేసింది. 1969లో తొలిసారిగా ప్రదానం చేశారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన వీలునామాలో పేర్కొన్న అసలు ఐదు నోబెల్ బహుమతుల్లో ఆర్థిక శాస్త్ర పురస్కారం లేదు. అయినప్పటికీ మిగతా నోబెల్ పురస్కారాలతో పాటే ఏటా డిసెంబర్ 10న దీన్ని అందజేస్తారు. 1896లో అదే రోజున నోబెల్ మరణించారు. 2025లో ఈ బహుమతి జోయెల్ మోకిర్, ఫిలిప్ అఘియోన్, పీటర్ హోవిట్‌లకు లభించింది. సాంకేతిక పురోగతి, నూతన ఆవిష్కరణలు దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి ఎలా దోహదపడతాయో వివరించినందుకు వారిని ఎంపిక చేశారు. రాబర్ట్ ఈ. హాల్ 1943లో అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం పాలో ఆల్టోలో జన్మించారు. 1967లో మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రస్తుతం స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. స్థూల ఆర్థిక వ్యవస్థ, వినియోగం, ఆర్థిక వృద్ధి వంటి అంశాలపై ఆయన పరిశోధనలు చేశారు. మైఖేల్ వుడ్‌ఫోర్డ్ 1955లో అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రం చికోపీలో జన్మించారు. 1983లో ఎంఐటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ప్రస్తుతం కొలంబియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ద్రవ్య విధానం, ఆర్థిక వ్యవస్థలో ధరల మార్పులు, కేంద్ర బ్యాంకుల నిర్ణయాల ప్రభావం వంటి అంశాలపై ఆయన పరిశోధనలు చేశారు.ఆర్థిక శాస్త్రంలో నోబెల్ పురస్కారాన్ని అధికారికంగా ఆల్ఫ్రెడ్ నోబెల్ స్మారకార్థం స్వెరిజెస్ రిక్స్‌బ్యాంక్ ఆర్థిక శాస్త్ర పురస్కారం అని పిలుస్తారు. స్వీడన్ కేంద్ర బ్యాంకు అయిన స్వెరిజెస్ రిక్స్‌బ్యాంక్ 1968లో తన 300వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేసింది. తొలి బహుమతిని 1969లో రాగ్నర్ ఫ్రిష్, జాన్ టిన్‌బెర్గెన్‌లకు అందించారు. ఇది ఆల్ఫ్రెడ్ నోబెల్ తన వీలునామాలో పేర్కొన్న అసలు ఐదు పురస్కారాల్లో ఒకటి కాదు. అయితే, ఇతర నోబెల్ పురస్కారాల మాదిరిగానే దీనిని కూడా రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. ఈ పురస్కారం కింద విజేతలకు 12 మిలియన్ స్వీడిష్ క్రోనర్లు అందజేస్తారు. ఇది సుమారు 1.2 మిలియన్ అమెరికా డాలర్లకు సమానం.

గత ఏడాది ఆర్థిక శాస్త్రంలో జోయెల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హోవిట్‌లు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## పెంబిమండల కేంద్రంలో ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ పోటీలు

యువత క్రీడల్లో రాణించాలి గ్రామీణ క్రీడాకారులకుప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి భూక్యా జాన్సన్ నాయక్






**ఖానాపూర్ (పెంబి) అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని పెంబిమండల కేంద్రంలో నిర్వహిస్తున్న పెంబి ప్రీమియర్ లీగ్ ( టి పి ఎల్ ) సీజన్--5 క్రికెట్ పోటీలను బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సోమవారం ప్రారంభించారు. క్రీడాకారుల టీమ్లను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు

ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని యువ క్రీడాకారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం ప్రభుత్వం తరఫునలభిస్తే ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలను ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని కోరారు

## గిరిజన నేత నైతం రాజు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**బెజ్జూర్ 12 అక్టోబర్ (ప్రజా జ్యోతి) :** మండలంలోని సోమిని గ్రామానికి చెందిన తెలంగాణ ఆదివాసీ నేత, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నైతం రాజు (42) అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు సోమిని గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1,500 కి.మీ పాదయాత్ర చేసి గిరిజన,పేదల హక్కుల కోసం పోరాడిన గిరిజన యోధుడు నైతం రాజు మృతి తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమీరోద్దీన్. నైతం సత్తయ్య మరియు తెలంగాణ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయండి...



**బెజ్జూర్ 12 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ప్రజావాణిలో అర్జీ పెట్టడం జరిగింది.

బెజ్జూర్ మండలం కాగజ్ నగర్ పట్టణానికి 70 కిలోమీటర్ల దూరంలో మారుమూల ప్రాంతంలో ఉంది. ఇప్పటివరకు మండలంలో పెద్ద పాఠశాలలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.ముఖ్యంగా మగవాళ్లకు (బాలురకు) హాస్టల్ వసతి లేకపోవడంతో చాలా మంది పేద,గిరిజన విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేస్తున్నారు. బెజ్జూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు బాలుర హాస్టల్ మంజూరు చేస్తే 30కి పైగా గ్రామాల విద్యార్థులకు మేలు జరుగుతుందని ప్రజావాణి నోడల్ అధికారికి ఇచ్చిన అర్జీలో పేర్కొన్నారు...

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుమ్ముల శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు అమీరోద్దీన్,చిలుముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదు_బీజేపీ మహిళా మోర్చా



**మంచిర్యాల, 12, అక్టోబర్ (ప్రజా జ్యోతి) :** మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న లైంగిక వేధింపులకు నిరసనగా బీజేపీ మంచిర్యాల జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పచ్చ స్వప్నరాణి నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీ అంగోంచ భీమోల్, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా పచ్చ స్వప్నరాణి మాట్లాడుతూ, విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలను నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి అంగోంచ భీమోల్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా నాయకులు బైరాన్ లక్ష్మి, బొంగోని శిరీష గౌడ్, ఎడ్ల స్వరూప, మాదాసు సృజన దేవి, తూటి సరస్వతితో పాటు పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఖానాపూర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్‌లపై సమగ్ర విచారణ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకి పేదల వినతి



**ఖానాపూర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో కొమురం భీమ్ చౌరస్తా లో గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులు అనేక అవకతవతలు జరిగాయని వీటిపై సమగ్రంగా త్వరగా విచారణ చేపట్టి అన ర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా కి వినిపించారు అలాగేవివిధ డిమాండ్లతో కూడిన వాటిని సైతం వినతిపత్రం లో పేర్కొన్నారు

ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, మాట్లాడుతూ గత ప్రభుత్వం భూమి, ఇండ్లు లేని నిరుపేదలకు కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పంపకాలు చేసే క్రమంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అప్పటి పాలకులు అధికారులు ఎంపిక చేశారు. ఇందులో అవినీతి కూడా జరిగిందని, ఎంపికలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, విచారణ పేరుతో సంవత్సరాలుగా కొనసాగుతుంది కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందనీ కలెక్టర్ కి వివరించారుడబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల జాబితా పూర్తిగా పరిశీలించాలని, ప్రతి లబ్ధిదారున్ని అర్హత కుటుంబ వివరాలు సొంత ఇల్లు స్థలం ఆదాయం పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగించాలని, విచారణ పేరుతో కాలయాపన చేయకుండా నిర్ణీత గడువులో పూర్తిస్థాయిలో విచారణ త్వరగా పూర్తిచేయాలని కోరారు. అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, డబుల్ బెడ్ రూమ్ల సాధన కమిటీ కన్వీనర్ తోటరాద, కో కన్వీనర్ షేక్ గౌస్, మజ్జిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో ఏఐటీయూసీ కూటమి ఘన విజయం..

## సింగరేణిలోనూ అదే ఐక్యత కొనసాగించాలి!

- ఎస్ఆర్‌పీ-3, ఆర్‌కే-7, ఎస్ఆర్‌పీ-1 గనుల్లో గేట్ మీటింగ్‌లు..
- కార్మికులకు స్వీట్ల పంపిణీ
- ఎస్ఆర్‌పీ-3లో 15 మంది యువ మహిళా కార్మికులు, ఫిట్టర్లు ఏఐటీయూసీలో చేరిక





**మంచిర్యాల, 12, అక్టోబర్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఆర్టీసీలో ఈ నెల 9వ తేదీన జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ నాయకత్వంలోని జాయింట్ యాక్షన్ కమిటీ ఘన విజయం సాధించిన సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-3, ఆర్‌కే-7, ఎస్ఆర్‌పీ-1 గనులతో పాటు వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి ఆర్టీసీ కార్మికులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఆర్‌పీ-3 గనిలో శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి ఎస్.కె. బాజీ సైదా, ఆర్‌కే-7 గనిలో వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్‌రావు, ఎస్ఆర్‌పీ-1 గనిలో అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి మోత్కూరి కొమరయ్య పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్టీసీ ఎన్నికల్లో సాధించిన విజయం కార్మిక ఐక్యతకు, హక్కుల కోసం నిరంతరం పోరాడే కార్మిక సంఘాలపై కార్మికులకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. ఆర్టీసీలోని 11 రీజియన్లకు గాను తొమ్మిది రీజియన్లలో ఏఐటీయూసీ నాయకత్వంలోని జాయింట్ యాక్షన్ కమిటీ విజయం సాధించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు కార్మిక సంఘంగా ఎన్నిక కావడం చారిత్రాత్మక విజయమని అన్నారు. ఈ కూటమిలో ఏఐటీయూసీతో పాటు తెలంగాణ మజ్దూర్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ కలిసి పోటీ చేశాయని తెలిపారు. 2019లో ఆర్టీసీ సమ్మె అనంతరం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక సంఘాలను రద్దు చేయడం ద్వారా కార్మికుల సంఘటిత హక్కులకు విఘాతం కలిగించిందని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే ప్రయత్నాలు, సంస్థకు చెందిన భూములను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చే ప్రతిపాదనలు, కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), సొసైటీ నిధులకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాకపోవడం కార్మికులను ఆందోళనకు గురిచేశాయని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం, వేతన సవరణ, ఇంక్రిమెంట్ల మంజూరు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వంటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నాయకత్వంలోని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు, సమ్మె నిర్వహించామని నాయకులు గుర్తుచేశారు. 2026 ఫిబ్రవరి 22, 23, 24 తేదీల్లో జరిగిన సమ్మె నేపథ్యంలో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులతో చర్చలు జరిపాయని తెలిపారు. ఈ క్రమంలో రెండు కరువు భత్యాలు మంజూరు కావడంతో వేతనాల్లో పెరుగుదల చోటుచేసుకుందని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించడం వంటి హామీలు ఇచ్చారని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ శాసనసభాపక్ష నాయకుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. ఆయన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణకు కృషి చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు అనుబంధంగా ఉండే సంఘాల కంటే కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే ఏఐటీయూసీ వంటి సంఘాలే కార్మికుల హక్కులను కాపాడగలవని ఆర్టీసీ ఎన్నికల ఫలితాలు మరోసారి నిరూపించాయని నాయకులు అన్నారు. ఆర్టీసీలో సాధించిన విజయ స్ఫూర్తితో సింగరేణిలోనూ కార్మికులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గతంలో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడుకోవడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని అన్నారు. సింగరేణి సంస్థను, కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతోందని, భవిష్యత్తులో జరిగే కార్మిక ఉద్యమాల్లో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల కార్మికులు చురుకుగా పాల్గొని సంఘానికి అండగా నిలవాలని కోరారు. ఎస్ఆర్‌పీ-3 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్ సందర్భంగా 15 మంది యువ మహిళా కార్మికులు, ఫిట్టర్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌లో చేరారు. కార్మికుల హక్కుల సాధన, యూనియన్ బలోపేతం, సింగరేణిలో ఏఐటీయూసీ సాధించిన విజయాలను మరింత ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో వారు సంఘంలో చేరినట్లు నాయకులు తెలిపారు. కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి యువత, విద్యావంతులైన మహిళా కార్మికులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఏఐటీ యూసీలో చేరిన వారందరికీ విప్లవ జేజేలు తెలియజేస్తూ, వారి చేరిక యూనియన్ బలోపేతానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో బెల్లంపల్లి రీజియన్ మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి వంగరి రాజేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ రాచర్ల చంద్రమోహన్, జనరల్ మేనేజర్ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, సంపత్, జిల్లా కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, మీడియా అధికార ప్రతినిధి రాజ్‌కుమార్, ఫిట్ సెక్రటరీలు మోతె లచ్చన్న, నర్సింగరావు, మురళి చౌదరి, సారయ్య, లక్ష్మణ్, రవి, సదానందం, నవీన్‌రెడ్డితో పాటు వివిధ కమిటీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల వాటాను వెంటనే విడుదల చేయాలి






- ఐకే--1ఏ గనిలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

**మంచిర్యాల, 12, అక్టోబర్, (ప్రజా జ్యోతి) :** సింగరేణి కార్మికులు తమ రక్తాన్ని, చెమటను ధారపోసి సంస్థ అభివృద్ధికి, లాభాల సాధనకు కృషి చేస్తున్నారని, కార్మికుల కష్టార్జితంతో వచ్చిన లాభాల వాటాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకే--1ఏ గనిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మికుల న్యాయమైన హక్కులను తక్షణమే అమలు చేయాలని, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలపై స్పందించి లాభాల వాటాను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యతను చాటుతూ, లాభాల వాటా విడుదల కోసం నాయకులు నినాదాలు చేశారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని, వారికి రావాల్సిన న్యాయమైన వాటాను ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ శ్రీరాంపూర్ కన్వీనర్ రామగిరి రామస్వామి, సీనియర్ నాయకులు ఎన్. వెంకట్ రెడ్డి, బోడకుంట శంకర్, పిట్ కార్యదర్శి ఆర్. అఖిల్, బొజ్జ నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. సీఐటీయూ జిందాబాద్.. సింగరేణి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

## నూతన రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్‌కు ఘన సన్మానం

మానవసేవే లక్ష్యంగా రెడ్‌క్రాస్ సేవలు విస్తరించాలి

**నేరడిగొండ, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఇటీవల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆదిలాబాద్ జిల్లా శాఖ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన డాక్టర్ ఆడే క్రాంతి కుమార్‌ను సోమవారం లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆడే క్రాంతి కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో రెడ్‌క్రాస్ సొసైటీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సొసైటీ మానవసేవే లక్ష్యంగా పనిచేస్తూ, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు, అవసరమైన వారికి అండగా నిలవాలని కోరారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తూ, ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎల్ఐసీ భరోసా!

రూ.1.38 లక్షల బీమా పరిహారం చెక్కు అందజేత



**నేరడిగొండ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని గుత్పాల గ్రామానికి చెందిన మడవి అనసూయ ఇటీవల మృతి చెందడంతో, ఆమె పేరుపై ఉన్న ఎల్ఐసీ పాలసీ బీమా పరిహారం చెక్కును సోమవారం బాధితురాలి కుటుంబానికి అందజేశారు.

పాలసీకి సంబంధించిన రూ.1,38,000 విలువైన క్లెయిమ్ చెక్కును ఆమె కుమారుడు మడవి ప్రసాద్‌కు ఎల్ఐసీ ఏజెంట్ లింగంపల్లి సురేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కుటుంబంలో చోటుచేసుకున్న విషాద సమయంలో ఎల్ఐసీ పరిహారం అందడంతో మృతురాలి కుటుంబానికి ఆర్థికంగా ఎంతో భరోసా లభించింది. ఈ సందర్భంగా ఏజెంట్ సురేష్ మాట్లాడుతూ.. "జీవిత బీమా పాలసీలు ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రతను కల్పిస్తాయి. అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు బీమా మొత్తం ఆ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెందూర్ లక్ష్మి బాయి భీంరావు, గ్రామస్తులు సిడం హనుమంతు, గోడం జుగేందర్, కుంరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్టాండ్‌లో పిల్లలకు పాలిచ్చే ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలి




**ఖానాపూర్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్ కేంద్రంలో చంటి పిల్లలకు పాలిచ్చే ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు షేక్ షకీల్ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల్లో ఎంపీడీవో రాథోడ్ రాధా ఎమ్మార్వో సుజాత రెడ్డిలకు వినతి పత్రం సమర్పించారు అనునిత్యం రద్దీ గా ఉండే బస్టాండ్ లో చంటి పిల్లలతో వచ్చిన ప్రయాణికులు పాలు ఇవ్వడానికి ఇబ్బందులు పడుతున్నారని దీనిని గమనించి బస్టాండ్ ప్రాంగణంలోనే ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి మహిళల ఇబ్బందులు తొలగించాలని ఈ సందర్భంగా షకీల్ కోరారు జిల్లా కలెక్టర్ ద్వారా ఆర్టీసీ అధికారులకు సిఫారసు చేస్తామని ఎంపీడీవో రాథోడ్ రాధా అన్నారు

## ఖానాపూర్ విద్యార్థిని మదీహా ఉఫాకు జిల్లా టాపర్‌గా ఎంపిక

ఉర్దూ అకాడమీ హైదరాబాద్‌లో అవార్డు ప్రదానం



**ఖానాపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన విద్యార్థిని సయ్యద్ మదీహా ఉఫా 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా టాపర్ గా ఎంపికైంది ఈ మేరకు ఉర్దూ అకాడమీ జెడ్డా--హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మదీహా ఉఫాకు అవార్డు, ప్రశంసాపత్రం, మెడల్‌తో పాటు నగదు బహుమతిని అందజేసి సత్కరించారు. ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన ఆమె సాధించిన ఈ గుర్తింపు పట్ల హర్షం వ్యక్తమవుతోంది.

ఈ సందర్భంగా ఖానాపూర్‌లోని మదీన మస్జీద్ అధ్యక్షులు, న్యాయవాది షబ్బీర్ పాషాతో పాటు పలువురు పుర ప్రముఖులు విద్యార్థిని తండ్రి సయ్యద్ ఆయుబ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మదీహా ఉఫా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన ఈ విజయంతో కుటుంబ సభ్యులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

# సమస్యల పరిష్కారానికై ప్రజావాణి

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం

నాగర్ కర్నూల్ అక్టోబర్ 12( ప్రజా జ్యోతి బ్యూరో)
ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో



నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులకు వినతి పత్రం అందజేసిపరిష్కరించాలని కోరారు. ఈ ప్రజావాణిలో 46 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సంబంధిత జిల్లా అధికారులకు అందించి సకాలంలోపరిష్కరించాలని అదనపు కలెక్టర్లు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ , వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ నర్సింగరావు

### ప్రజావాణికి 22 ఫిర్యాదులు

గద్వాల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి అదనపు కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు,వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 22 ఫిర్యాదులు





అందినట్లు తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,వివిధ శాఖల అధికారులు తమ సిబ్బందితో తరచూ సమావేశాలు నిర్వహించి,ఆయా శాఖల పరిధిలో అందిన ప్రజావాణి దరఖాస్తులను సమీక్షించాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో 10 ఫిర్యాదులు స్వీకరించిన అదనపు ఎస్పీ కే.శంకర్

### ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

గద్వాల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే.శంకర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను







ఆయనకు వివరించి, పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా మొత్తం 10 ఫిర్యాదులు అందాయి.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు.ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి న్యాయమైన పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.సోమవారం అందిన ఫిర్యాదుల్లో వేధింపులకు సంబంధించి ఒకటి,గొడవలకు సంబంధించి రెండు,భూ వివాదాలకు సంబంధించి ఆరు,మోసానికి సంబంధించి ఒక ఫిర్యాదు ఉన్నాయి.ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి,వాటి పరిష్కార పురోగతిని జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అదనపు ఎస్పీ కే.శంకర్ తెలిపారు.ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి నిర్వహిస్తారు.మంగళవారం నుంచి శనివారం వరకు పని దినాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు.

# కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్

## పీఎం ధన్-ధాన్య కృషి యోజన అమలులో నాగర్‌కర్నూల్‌కు జాతీయ గుర్తింపు

## జాతీయ స్థాయి మైలురాయి వేడుకలకు హాజరైన జిల్లా ప్రతినిధుల బృందం

నాగర్ కర్నూల్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో)
వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఉత్పాదకత




పెంపు, వ్యవసాయ అనుబంధ రంగాల బలోపేతమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకం అమలులో నాగర్‌కర్నూల్ జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ పథకం అమలుకు సంబంధించి న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి మైలురాయి వేడుకల్లో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అవార్డు అందుకున్నారు. సోమవారం న్యూఢిల్లీలోని ఎన్ఎస్‌సీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పురస్కారాన్ని స్వీకరించారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంపొందించడం, పంటల ఉత్పాదకతను మెరుగుపరచడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజనను అమలు చేస్తోంది. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమిస్తూ రైతులకు మెరుగైన సాగు అవకాశాలు కల్పించేందుకు ఈ పథకం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకత పెంపు, సాగునీటి వనరుల సమర్థ వినియోగం, పంటల దిగుబడుల మెరుగుదల, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం, రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలు వ్యవసాయాభివృద్ధిలో కీలకంగా నిలుస్తున్నాయి. ఈ లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వ శాఖలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.
ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం అమలులో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా న్యూఢిల్లీలో జాతీయ స్థాయి మైలురాయి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి నలుగురు సభ్యులతో కూడిన ప్రతినిధుల బృందం హాజరైంది. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యశ్వంత్ రావు, కృషి



విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త ఓ శైలా, ప్రగతిశీల రైతు రాజేందర్ రెడ్డి ఈ బృందంలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కూరుమావతారంలో భక్తులకు దర్శనం

## ఘనంగా స్వామి వారికి సూర్యప్రభ,చంద్రప్రభ వాహన సేవ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువైన అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 61వ





వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు వంశి జోషి తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేసి హారతి ఇచ్చారు. బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారు కూరుమావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామివారికి సూర్యప్రభ సేవా అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. సాయంత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రప్రభ వాహనంపై భక్తుల గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. కలియుగ కల్పతరువైన ఆ వేంకటేశ్వర స్వామి స్వామి ముందు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన అందరిని కనివిందు చేసింది. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 61వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ప్రతిరోజు ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని కావున మఖ్తల్ పట్టణవాసులు స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు,మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్దకల్ భక్త మార్కండేయ దేవస్థానంలో గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం

### శరన్నవరాత్రుల రెండో రోజు ప్రత్యేక పూజలు..

### కుంకుమార్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు

మల్దకల్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా



అమ్మవారిని పసుపు రంగు చీరతో అలంకరించి,వివిధ రకాల పుష్పాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలకు అల్పాహార దాతలుగా దామ శిరీష-సురేందర్,క్యామ పల్లవి-శివకుమార్ ద ంప తులు వ్యవహరించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణ్ కుమార్,ఆలయ మహిళా అధ్యక్షురాలు సురేఖ పూజా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఈ ఉత్సవాల్లో పద్మశాలి కుల బాంధవులు, మహిళలు,బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల సహకారంతో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆలయ అధ్యక్షులు దామ నరేష్,కమిటీ సభ్యులు తెలిపారు.

# నాయి బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలి

## ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి

నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):
నాగర్ కర్నూల్ పట్టణంలో నూతనం గా నిర్మించిన నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా





ఎమ్మెల్యే మా ట్లాడుతూ మాట్లాడుతూ నేడు మూడు దశాబ్దాల కల నెరవేరిందని ఈ భవనం మా ఐక్యతకు, ఆత్మ గౌరవానికి,చైతన్యానికి ప్రతీకఅని,చరిత్రలో అందా నికి,ఆరోగ్యానికి నాయి బ్రాహ్మణులు ముందుండి సేవ చేస్తున్నారని,పురుడు నుండి పెళ్లి పీటల వర కు,మైలపోలనుండి కర్మకాండల వరకు మంగలి లే నిదే కార్యక్రమం ముందుకు సాగదని,సమాజ నాగ రికతకు,అభివృద్ధికి సేవా కులమైన నాయి బ్రాహ్మ ణుల పాత్ర అద్వితీయమని కొనియాడారు.నియో జకవర్గంలోని అన్నికులాలు సమానంగా అభివృద్ధి చెందేలా అందరం ఒకే కుటుంబంలా ముందుకు వెళ్తున్నామని,నాయి బ్రాహ్మణులు ఆత్మన్యూనతను వీడి రాజకీయ,సామాజిక,ఆర్థికరంగాలలో అభివృ ద్ధి సాధించాలని, రాజకీయాల్లో రాణించాలనే ఆస క్తి ఉంటే అవకాశాలు వాటంతట అవే వస్తాయని తెలిపారు.కమ్యూనిటీహాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి,డ్రైనేజీ వ్యవస్థ మరియు సి.సి రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని,అర్హులైన పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,ప్రభుత్వ కాంప్లెక్స్ లో షాపు ల కేటాయింపు విషయంలో సానుకూలంగా చర్య లు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు,మున్సిపల్ చైర్మన్ తీగల సు రేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదంరమేష్,10వ,వా ర్డు కౌన్సిలర్ నారాయణ చారి,9వ వార్డు కౌన్సిలర్ అలివేలమ్మ,కౌన్సిలర్ శంకర్, నాయిబ్రాహ్మణ సం ఘ అధ్యక్షులు సదుర్ల తిర్పతయ్య,జిల్లా అధ్యక్షు డు కానుగుల శ్రీనివాస్,పురుషోత్తం,శివుడు,అలం కార్ బాలస్వామి,వట్టెం బాలస్వామి, అంజనేయు లు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
అయిజ మున్సిపాలిటీలో 10వ వార్డు దుర్గానగర్‌లో నిర్వహించిన దుర్గమ్మ తల్లి పూజా కార్యక్రమానికి 10వ వార్డు కౌన్సిలర్ రాధా చిన్ని కృష్ణ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు



అదేవిధంగా దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎస్. మద్దిలేటి, సులోచనమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. శ్రీధర్, ఉప్పరి బసవరాజ్, పానంపల్లి రాముడు, 11వ వార్డు ఇంచార్జ్ తెలుగు తాయప్ప, 14వ వార్డు ఇంచార్జ్ మేస్త్రి శీను, మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మన్న, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ శాలు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడ్వకేట్ కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రొబేషన్ పూర్తి.. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు!

### 47 మంది నాలుగో తరగతి ఉద్యోగులు, రికార్డు అసిస్టెంట్లకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అభినందనలు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 47 మంది



ఉద్యోగులు ప్రొబేషన్ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను సోమవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న 38 మంది నాలుగో తరగతి ఉద్యోగులు, తొమ్మిది మంది రికార్డు అసిస్టెంట్లు ప్రొబేషన్ కాలాన్ని పూర్తి చేసుకోవడం పట్ల కలెక్టర్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, మెరుగైన సేవలు అందించేలా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులుగా విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజాసేవా దృక్పథం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహించినప్పుడే ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ప్రొబేషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న ఉద్యోగులు భవిష్యత్తులోనూ ఇదే నిబద్ధతతో పనిచేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నరేందర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణికి 7 వినతులు

నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జి ల్లా ఎస్పీ కార్యాలయంలో నిరహించిన ప్రజావాణి కి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ఫిర్యా దు దారుల నుండి 07 ఫిర్యాదులను ఎస్పీ సంగ్రా మ్ సింగ్ జి పాటిల్ స్వీరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారుల సమస్యలను విని వా టిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిదిత అధికారులకు సూచనలు చేశారు.వచ్చిన 07 అర్జీ లలో భూమికి సంబంధించిన అర్జీలు 4,తగు న్యా యం సంబంధించిన అర్జీలు 3 వచ్చాయాని వాటి ని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా,ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను వినియోగించుకుంటూ,సమస్యలను చట్ట ప్రకారం పరిష్క రించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గర య్యేలా,శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తుందని అన్నారు.



# కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

**బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్**



**దేవరుప్పుల, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి) :** అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని,నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి యువతను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని దేవరుప్పుల మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ పిలుపునిచ్చారు.సోమవారం మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ యువతీ యువకులు,పట్టభద్రులంతా సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిరుద్యోగ యువత భవిష్యత్తుకు, వారి ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలుస్తాయని, ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం గ్రాడ్యుయేట్లకు ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ముందుగా ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు.నవంబర్ 1, 2023 కంటే ముందు డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులంతా వెంటనే ఎమ్మెల్సీ ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.నవంబర్ 6వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ యువజన నాయకులు గుండె రమేష్,పందేనబోయిన మధు ముదిరాజ్,దాసగాని భరత్,ఉప్పుల సామ్రాట్,బట్ట వేణు,జోగు కిరణ్,అనిల్ తదితరులు ఉన్నారు.

# మూల్యాంకణ కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించి సూచనలను అందించిన జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ కృష్ణమూర్తి





**రాయపర్తి అక్టోబర్ 12 ప్రజా జ్యోతి :** జిల్లా విద్యాశాఖ అధికారి బి.రంగయ్య నాయుడు ఆదేశానుసారంగా రాయపర్తి మండల కేంద్రంలో ఈ విద్యా సంవత్సరం 2026-2027 గాను 9వ, తరగతి సమ్మేటివ్ అసెస్మెంట్-1 ఆంగ్ల పరీక్షల జవాబు పత్రాలు మూల్యాంకనము చేపడుతున్న మండల విద్యా వనరుల కేంద్రాన్ని, రాయపర్తి మూల్యాంకన్న కేంద్రాన్ని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ సెక్రటరీ గారే కృష్ణమూర్తి సోమవారం సందర్శించారు. మూల్యాంకన కేంద్రంలో 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆంగ్ల పరీక్ష రాసినటువంటి జవాబు పత్రాల మూల్యాంక పత్రాలను పరిశీలించారు.

విద్యార్థిని విద్యార్థులు రాసినటువంటి జవాబులకు అనుగుణంగా మార్కులు కేటాయించాలని మూల్యాంకనం చేపడుతున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని తొలగించే విధంగా పరీక్షలు ఉపయోగపడతాయని తెలియజేశారు. మూల్యాంకనం అయిన వెంటనే మార్కులను ఎస్ సి ఈ ఆర్ టి హైదరాబాద్ వారు సూచించిన విధంగా మార్కులను కన్సల్టెంట్ షీట్ లో వేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి.శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఎంఆర్సి సిబ్బంది శ్రీనివాస్, యాకయ్య, శ్రీను సిఆర్పిలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**పరకాల ఆర్డీఓ డిఎస్ వెంకన్న**





**పరకాల, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్ డి ఓ డీఎస్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఐదు అర్జీలను స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల పురోగతి, భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పరకాల తహసీల్దార్ విజయ లక్ష్మి, శాయంపేట తహసీల్దార్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా సమస్యలపై తగ్గిన స్పందన

**- 17 మంది అధికారులు.. అందినవి మూడు దరఖాస్తులే**



**కాటారం, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి స్పందన తగ్గింది. సోమవారం కాటారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి 17 మంది మండల స్థాయి అధికారులు హాజరుకాగా, హౌసింగ్ సమస్యలకు సంబంధించి కేవలం మూడు దరఖాస్తులు మాత్రమే అందాయి. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు పంపించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో (సూపరింటెండెంట్) మార్క శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం పోరాడిన భగవాన్ దాస్



- ఆయన ఆశయాలు నేటికీ చిరస్మరణీయం
- మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి) :** ప్రముఖ కార్మిక నాయకుడు, కమ్యూనిస్టు యోధుడు బీఆర్ భగవాన్ దాస్ ఆశయాలు నేటికీ చిరస్మరణీయమని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని భగవాన్ దాస్ విగ్రహం వద్ద ఆయన 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. భౌతికంగా దూరమై 23 ఏళ్లు గడిచినా ప్రజల హృదయాల్లో భగవాన్ దాస్ నిలిచిపోయారని పేర్కొన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడారని గుర్తుచేశారు.ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా భగవాన్ దాస్ పరిరక్షించారని, ఆయన కాపాడిన స్థలంలోనే ప్రస్తుతం కాళోజీ కళాక్షేత్రం నిర్మితమైందని తెలిపారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఆయన పోరాడారని చెప్పారు. నగరంలో పేదలకు ఇంటి స్థలాలు, గుడిసెవాసులకు పట్టాలు అందించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నడిపారని వివరించారు. ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఎన్.రాజమౌళి, ఏదునూరి వెంకట్రాజం, ఏశబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం, మాలోతు శంకర్, మెట్టు శ్యామ్‌సుందర్‌రెడ్డి, భగవాన్ దాస్ కుమారులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బి.రాజ్ సిద్ధార్థ, బీఆర్ లెనిన్, మాజీ కార్పొరేటర్లు మంచాల స్వామిచరణ్, జోరిక రమేష్, సారంగపాణి, జర్నలిస్టు నాయకులు పీవీ మదన్‌మోహన్, తోట సుధాకర్, బొల్లారపు సదయ్య, బొడిగె శ్రీనివాస్, ఎండీ నయీం తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన నాయిని నీలిమారెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ పరిధి రెవెన్యూ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సతీమణి నాయిని నీలిమారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు అమ్మవారి సన్నిధికి చేరుకున్న ఆమెకు ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా నాయిని నీలిమారెడ్డి అమ్మవారికి పూజలు నిర్వహించి, ప్రజలందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటూ అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బషీర్, మాజీ అధ్యక్షుడు అఫ్సర్, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలపల్లి సి.సి రోడ్డు పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం




- పంచాయతీరాజ్ డీఈ వైఖరిపై సర్పంచ్ మల్లమ్మ ఆగ్రహం
- సగంలోనే నిలిచిన సి.సి రోడ్డు పనులు
- నరకప్రాయంగా మారిన రహదారి..ప్రజల అవస్థలు
- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం..దోమల ముప్పు
- సర్పంచ్ ఆగ్రహం..అధికారులపై ఫిర్యాదు
- స్పందించని ఏఈ, డీఈలు.. ఉన్నతాధికారులకే లేఖ
- తక్షణమే పనులు పూర్తి చేయాలని డిమాండ్

**సంగెం, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో మంజూరైన సి.సి రోడ్డు, సైడ్ డ్రెయిన్ పనుల పట్ల పంచాయతీ రాజ్ డివిజనల్ ఇంజనీర్ (డిఇ) ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఆశాలపల్లి గ్రామ పంచాయతీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఆశాలపల్లి ప్రధాన క్రాస్ రోడ్డు నుండి రామచంద్రపురం గ్రామం వరకు మంజూరైన ఈ పనులు సగంలోనే నిలిచిపోవడానికి అధికారుల బాధ్యతారాహిత్యమే కారణమని గ్రామ సర్పంచ్ కొంగర మల్లమ్మ ధ్వజమెత్తారు.

**పట్టించుకోని డీఈ వైఖరి :** గ్రామంలో నిలిచిపోయిన సి.సి రోడ్డు, సైడ్ డ్రెయిన్ సమస్యలపై గతంలోనే పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ తో పాటు డివిజనల్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారు కనీసం స్పందించకపోవడంపై సర్పంచ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు అడుగుతున్నా పనులకు సంబంధించిన 'ఎస్టిమేషన్ కాపీలను' ఇవ్వకుండా కాలయాపన చేయడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. అధికారుల ఇలాంటి బాధ్యతారాహిత్యం వల్లే పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని ఆరోపించారు.

**ప్రమాదకరంగా మారిన రహదారి :** సి.సి రోడ్డు పనులు సగంలో ఆపేయడం, రోడ్డుకు ఇరువైపులా మట్టి (మొరం) పోయకపోవడం వల్ల ప్రస్తుతం రహదారి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అటు సైడ్ డ్రెయిన్ పనులు కూడా పూర్తి కాకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి :** ఈ నేపథ్యంలో, సర్పంచ్ మల్లమ్మ స్పందిస్తూ.. డీఈ నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా నిరసిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా గ్రామ నోడల్ అధికారి, ఎంపీడీఓ తక్షణమే జోక్యం చేసుకుని, సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే నిలిచిపోయిన సి.సి రోడ్డు, సైడ్ డ్రెయిన్ పనులను పూర్తి చేయించడంతో పాటు, పనులకు సంబంధించిన పూర్తి ఎస్టిమేషన్ వివరాలను గ్రామ పంచాయతీకి అందజేసేలా చూడాలని ఆమె కోరారు.

# బ్రహ్మచారిణి దేవి అవతారంలో కనకదుర్గమ్మ..



**పరకాల, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు బ్రహ్మచారిణి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు మణిదీప్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కట్కూరి దివ్య--రాజ్‌కుమార్ దంపతుల సారథ్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, రాజేష్ గంగు, కృపేందర్ రెడ్డి, నిఖిల్, సాయి, రాకేష్, రాజేంద్రప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ

# పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఈ రబీ సీజన్‌లో వరి సాగుకు దూరంగా ఉండాలి
తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం, జనగామ మండలం, చీటకోడూరు గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, కార్యక్రమం అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాబోయే నెలల్లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేపట్టి, పంటకు అవసరమైన నీరు అందుబాటులో లేకపోతే రైతులు పెట్టిన పెట్టుబడిని కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పంట నష్టపోతే రైతు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ రబీ సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటలైన పప్పుధాన్యాలు మినుములు, పెసర్లు, శనగలు, కందులు, అలాగే నూనె గింజల పంటలైన వేరుశనగ, పొద్దు తిరుగుడు, కుసుమలు, నువ్వులు, తదితర పంటలను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ఒకసారి పంట సాగు ప్రారంభించిన తర్వాత నీటి కొరత ఏర్పడితే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అందువల్ల ముందుగానే ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని సూచించారు. తక్కువ నీటితో పండే పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులు, సూక్ష్మ సేద్య విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. సాగునీటి కొరతను అధిగమించేందుకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు పంటలకు అవసరమైన నీటిని అందించవచ్చని తెలిపారు. సూక్ష్మ సేద్య పరికరాల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం వరకు, జనరల్, ఓబీసీ వర్గాలకు చెందిన రైతులకు 80 శాతం వరకు సబ్సిడీ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ ఇన్‌పుట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులోకి తీసుకొచ్చిన విక్రయ కేంద్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ నేపథ్యంలో చౌడారం గ్రామానికి చెందిన రైతు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 28 నుంచి 30 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్న తాను, గత 15 సంవత్సరాలుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై అనుభవం కలిగి ఉన్నట్లు వివరించారు. వర్షాలు అధికంగా కురిసిన సమయంలో పొలాల్లో నీరు నిలిచిపోవడం, పంటల సాగులో ఎదురైన ఇబ్బందులు వంటి అంశాలను రైతు వివరించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన సందర్భంలో వ్యవసాయ పరిస్థితులను పరిశీలించి, సంబంధిత అధికారులు పంట పరిస్థితులపై సూచనలు చేసినట్లు తెలిపారు. రైతులందరూ ఒకే రకమైన పంటల సాగుపై ఆధారపడకుండా, తమ భూములకు అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా వ్యవసాయంలో ఎదురయ్యే నష్టాలను తగ్గించుకోవచ్చనే విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇతర రైతులు కూడా అనుభవజ్ఞులైన రైతుల సాగు విధానాలను పరిశీలించి, తమ పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాలని కలెక్టర్లిసూచించారు. వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న మార్పులు, వర్షపాత అంచనాలు, సాగునీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు సాధించే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంతకుముందు రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులు, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగంపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఎన్పీడీసీఎల్ సంపత్ రెడ్డి, డీహెచ్ఎస్ఓ నర్సయ్య, ఏపీడీ నూరుద్దీన్, డీసీఓ కరుణ, ఏడీఏ అపర్ణ, ఎంపిడిఓ మహేష్ నాయక్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సర్పంచి, అధిక సంఖ్యలో రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**బిఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



**నర్సంపేట అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ఆశ కార్యకర్తలకు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా కేంద్రంలో రాజరాజేశ్వర గార్డెన్ లో జరిగే సమ్మె సన్నహాక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజుఅన్నారు.పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పి పి యూనిట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ కి 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం తో పాటు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి మూడు సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క హామీ నెరవేర లేదని ఆశాలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిన్న ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో వికారాబాద్ జిల్లా ఆశాల సమ్మె సన్న హాక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి ఎక్కడికి అక్కడ ఆశలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమావేశాలు నిర్వహించుకున్న నిరసనలు తెలిపిన నిర్బంధాలు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు రేపు జరిగే సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆశల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి మంజుల వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ హాజరవుతున్నారని జిల్లాలో ఉన్న ఆశాలందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిపి యూనిట్ అధ్యక్షురాలు సంధ్య కార్యదర్శి భారతి జమున రమ జ్యోతి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓట్లపై బీజేపీ ప్రత్యేక దృష్టి..




**పరకాల, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పరకాలలోని బీజేపీ పట్టణ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరకాల మండల కన్వీనర్ ఆకుల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**సమష్టి కృషికి డా. కాళీ ప్రసాద్ రావు పిలుపు..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి బూత్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని అన్నారు. పార్టీ నాయకులు, వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేసి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులందరికీ ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టభద్రుల ఓటరు నమోదు విధానం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఓటర్లను చైతన్యపరిచే కార్యాచరణ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఎన్నికల్లో బీజేపీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో క్యామ మల్లేష్ యాదవ్ 50వేల సాయం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):
బీబీనగర్ రైలు ప్రమాదంలో 350కు పైగా గొర్రెలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామ పరిధిలోని అలీనగర్‌కు చెందిన బాలముని కిష్టయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ





మల్లేష్ యాదవ్ పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా క్యామ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, రైలు ప్రమాదంలో గొర్రెలను కోల్పోవడం వల్ల బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని అన్నారు. గొర్రెల పెంపకంపైనే ఆధారపడి జీవించే కుటుంబానికి ఇంతటి నష్టం కలగడం బాధాకరమని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి మనోధైర్యాన్ని కల్పించడంతో పాటు ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.50 వేల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, జూలూరు మాజీ సర్పంచ్ యకరి రేణుక నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

చిట్యాల అక్టోబర్ 12 ప్రజా జ్యోతి :
వరి కోతలు ప్రారంభం ఐనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్,అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో అఖిల



భారత రైతు సంఘం మహాసభల ప్రాముఖ్యతను తెలుపుతూ సోమవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయి,అల్లాడుతున్న రైతులను అన్ని రకాల ఆదుకోవాలని కోరారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 వ తేదీ నుంచి జరిగే అఖిల భారత కిసాన్ సభలలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర గురించి పోరాట రూపాలు చర్చిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, బొడ్డు నర్సింహా, శిరసు హన్మయ్య,రుద్రారపు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### కౌన్సిలర్ తబస్సుం శఫీఖ్ అహ్మద్

భువనగిరి, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి):
భువనగిరి మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు బంజారాహిల్స్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని కోరుతూ 31వ,వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు గత నెల రోజులుగా బంజారాహిల్స్ ప్రాంతంలో విద్యుత్ శాఖకు సంబంధించిన లైన్‌మన్ లేకపోవడంతో ప్రజలు విద్యుత్ సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కౌన్సిలర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు, విద్యుత్ లైన్లలో మరమ్మతులు అవసరమై



నప్పుడు సమస్యలను సకాలంలో పరిష్కరించడంలో ఇబ్బందులు ఎదురవు తున్నాయని వివరిం చారు.ఈ నేపథ్యంలో బంజారాహిల్స్ ప్రాంతానికి వెంటనే లైన్‌మన్‌ను నియమించి, ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేయాలని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు ని కోరారు.ఈ కార్యక్రమం లో బానోత్ జ్యోతి, బానోత్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### యాదాద్రి జోన్ ఐజీ షాహనవాజ్ ఖాసిం

### చిట్యాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఐజీ

### రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

చిట్యాల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి ):
ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి జోన్ ఐజీ షాహనవాజ్ ఖాసిం సూచించారు.చిట్యాల పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేసి స్టేషన్ లో నిర్వహిస్తున్న విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీలో స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ,పెండింగ్ కేసుల పరిష్కారం,రహదారి ప్రమాదాల నివారణ,మహిళలు,చిన్నారుల భద్రతపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఐజి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలు సావధానంగా విని చట్టప్రకారం సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి బాధితులకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగించేలా విధులు



నిర్వహించాలని ఆదేశించారు.చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారితో పాటు ఇతర రహదారులపై రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి కారణాలు విశ్లేషించి సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.అతివేగం, నిర్లక్ష్యపు వాహన నడుపుడు, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిబంధనల ఉల్లంఘనపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాహనదారులకు శిరస్త్రాణం, సీటుబెల్టు వినియోగం, వేగ నియంత్రణ, రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులకు వైద్య సహాయం అందేలా చూడాలని సూచించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్నారులపై నేరాల కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి బాధితులకు రక్షణ, భరోసా కల్పించాలని, గోప్యత కాపాడుతూ నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని ఆదేశించారు.పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.దొంగతనాలు, ఇళ్ల దొంగతనాలు, వాహనాల చోరీల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో నిరంతర నిఘాతో రాత్రివేళ కాపలాను ముమ్మరం చేయాలని



సూచించారు.నిఘా కెమెరాల వినియోగాన్ని ప్రోత్సహించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వాడుకోవాలని ఆదేశించారు.రౌడీషీటర్లు, పునరావృత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని, అంతర్జాల మోసాలపై అవగాహన కల్పించి బాధితులు 1930 సంఖ్యకు ఫిర్యాదు చేసేలా ప్రచారం చేయాలని తెలిపారు.పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి సాక్ష్యాధారాలు పకడ్బందీగా సేకరించాలని, న్యాయస్థాన కేసుల్లో సాక్షుల హాజరు, సమన్ల అమలు, నేరారోపణ పత్రాల దాఖలుపై దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఐజీ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖీలో నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల సిఐ సురేష్, ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటాలి.. ఓటరు నమోదుపై దృష్టి పెట్టాలి

### అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

### బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు

అనంతగిరి, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి )
రానున్న వరంగల్–నల్గొండ–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు



సమన్వయంతో పనిచేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో మండల నాయకులతో కలిసి పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రజలకు ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని ఎన్నికల ద్వారా తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల తీర్పునకు వేదిక కావాలని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు అత్యంత కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ దిశగా ప్రతి గ్రామంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, పట్టభద్రులకు ఓటరు నమోదు విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల వారీగా పట్టభద్రుల వివరాలను సేకరించి, అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని చెప్పారు. పట్టభద్రుల సమస్యలను ప్రజల్లోకి తీసుకె



ళ్లడంతోపాటు వారి హక్కులపై అవగాహన కల్పించాలని మల్లయ్య యాదవ్ సూచించారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారంలోనూ పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ఓటరు నమోదు కార్యక్రమం పునాదిగా నిలుస్తుందని, ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు నాయకులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

చింతలపాలెం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :
ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చేయూతనిస్తోంది. మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం చింతలపాలెంలో కాంగ్రెస్ పార్టీ రెండో వార్డు సభ్యుడు చింతిరాల సురేందర్ ఇద్దరు లబ్ధిదారులకు అందజేశారు. సురేఖ, రామాంజనేయులు చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ నాగరాజు, శ్రీను, శేఖర్, కోటేశ్వరరావు, గోపి, సూరిబాబు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్య సేవల తో ప్రజాదరణ పొందాలి..!

### డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ

### నూతన రాఫా సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభం

### ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయడమే లక్ష్యం

### ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాపోలు కరుణాకర్

మిర్యాలగూడ, అక్టోబర్ 12,( ప్రజాజ్యోతి ):
మెరుగైన వైద్య సేవలతో ప్రజల ఆదరణ పొందాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ అన్నారు.సోమవారం మిర్యాలగూడ పట్టణం లోని డాక్టర్స్ కాలనీలో రాఫా సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్, డయాగ్నోస్టిక్స్ అండ్ ఫార్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఫుల్లీ ఆటోమేటెడ్ మెషిన్లతో కూడిన ల్యాబ్‌ను స్థానిక ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి తనయుడు బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డితో కలిసి ఘనంగాప్రారంభించారు.ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ అత్యాధునిక ల్యాబ్ సౌకర్యాలతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేలా రాఫా హాస్పిటల్ ను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. వైద్య పరీక్షలు చికిత్సల కోసం హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే అందుబాటులో మెరుగైన సదుపాయాలు రావడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాపోల్ కరుణాకర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే తమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఇకపై ప్రత్యేక వైద్య పరీక్షల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మిర్యాలగూడలోనే అత్యంత కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందించే ఫుల్లీ ఆటోమేటెడ్ ల్యాబ్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు.అలాగే,ఈ క్లినిక్ ద్వారా ప్రతిరోజూ న్యూరాలజిస్ట్, న్యూరో సర్జన్,యూరాలజిస్ట్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, రుమటాలజిస్ట్,ఆంకాలజిస్ట్ వంటి వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన సూపర్ స్పెషాలిటీ విజిటింగ్ డాక్టర్ల సేవలు రోగులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యసంరక్షణ



పెంపొందించేందుకు రాబోయే రోజుల్లో ప్రత్యేక హెల్త్ క్యాంప్స్,అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాపోలు హెప్సిబా, ఫార్మా శాస్త్రవేత్త జాషువా, జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఫరూక్, పట్టణ అధ్యక్షుడు కోడి రెక్క ఇంద్ర కుమార్, కృపయ్య, రాపోలు నరసయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

## కనక దుర్గమ్మ ఆలయంలో కుంకుమ పూజలు

చిట్యాల అక్టోబర్ 12 ప్రజా జ్యోతి
చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు గాయత్రీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పులిహోర, రవ్వ కేసరిని నైవేద్యంగా సమర్పించారు. మహిళా భక్తులు విచ్చేసి కుంకుమార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం అమ్మవారికి 108 ప్రసాదములతో నైవేద్యం సమర్పించనున్నట్లు ఆలయ చైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి,



వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, బెలిదె సత్యనారాయణ, ఏళ్ల మాధవి, కుమ్మరి దేవి తోపాటు మహిళా భక్తులు... రుద్రారపు జ్యోతి, దుబ్బాక స్వప్న, దోర్నాల మంజుల, ముద్దగోని సుజాత, బొక్క మంజుల, కాచం జయశ్రీ, మందాది కృష్ణవేణి, ముద్దగోని పద్మ, మందాడి హేమలత, రెముడాల స్వప్న, గుండెగోని పూజ, ఆవనగంటి సహస్ర, ధరావత్ సింధు, దుబ్బాక సాహిత్య, దేవలపల్లి ప్రేమలత, జోగు సంతోష, పున్న చందన, ఇమ్మడి సుజాత, బూరుగు ఉష ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవకులు రేగొండ వేణుమాధవ్, ఈవో ఏనుగు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

చిట్యాల అక్టోబర్ 12( ప్రజా జ్యోతి);
చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో యశోద ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పిట్టంపల్లి పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు ఐదువందల మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచిత మందులు పొందారు.



ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మారుతున్న జీవనశైలి కారణంగా వస్తున్న వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయడమే ఈ శిబిరాల ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేపాల మదన్‌మోహన్, అండే అండాలు రాములు, నారగోని నాగరాజు, సంజీవరెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, రేగులగడ్డ నర్సింహాగౌడ్, పాటి మాధవరెడ్డి, పంతంగి కరుణాకర్ గౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, రంగ వెంకటేశ్వర్లు, పందిరి శ్రీనివాసులు, తేరెట్పల్లి హనుమంతు, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఏనుగు కాంతిరెడ్డి, బాలగోని రాజు, మేడిశెట్టి శ్రవణ్, గోలి మల్లేష్, దయాకర్, శ్రీనివాస్ రెడ్డి, జయంతి మాల తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడులో రైతులు ఎఫ్పీవో సభ్యత్వ నమోదు

చిట్యాల అక్టోబర్ 12( ప్రజా జ్యోతి );
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పంచాయతీ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎఫ్పీవో సభ్యత్వ నమోదు మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఎఫ్పీవోలో సభ్యత్వం తీసుకొని సంఘం ద్వారా అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎఫ్పీవో పనితీరు, విధివిధానాలు, సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, ప్యాక్స్ ఉపాధ్యక్షుడు బొంతల అంజిరెడ్డి, ఉప సర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య, పాల సంఘం అధ్యక్షుడు మరగోని యాదయ్య, వార్డు సభ్యులు మంకాల లింగస్వామి, నోముల రాంకుమార్, ప్యాక్స్ సంచాలకులు గంగాపురం భాస్కర్, మామిడి శ్రీరాములు, ప్యాక్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బొంతల రాజిరెడ్డి, ఎఫ్పీవో ముఖ్య కార్యనిర్వహణాధికారి రేగులగడ్డ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



## హసకొత్తూర్‌లో పేకాట ఆడుతున్న 16 మంది పట్టివేత

**కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) అక్టోబర్ - 12 :** మండలం లోని హసకొత్తూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావారాలపై ఆదివారం రాత్రి దాడి చేసి 16 మందిని పట్టుకున్నట్లు ఎస్ ఐ సి హెచ్ సతీష్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ దాడి లో 16 మందిని అదుపు లోకి తీసుకోగ, ఇద్దరు వ్యక్తులు పరరైనట్టు తెలిపారు. ఆ ప్రాంతం నుండి 15 మొబైల్ ఫోన్ లను అదే విదంగా రూపాయలు 21800 నగదును స్వాధీన పరచుకున్నట్టు తెలిపారు. పరారైనా వ్యక్తులను కూడా తొందరలోనే గుర్తిస్తామని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి రెండు వేర్వేరు కేసులు నమోదు



చేసినట్టు తెలిపారు. పట్టు బడ్డ వారిపై తదుపరి చర్యలు తీకుంటామని తెలిపారు.

## నల్లూరులో భూ భారతి భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 12** ముప్కాల్ మండలంలోని నల్లూరు గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ శివారులోని రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే శాఖ ఏడీ శ్రీనివాస్ భూముల రీ సర్వే విధానం, సంబంధిత అంశాలపై రైతులకు వివరించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. రీ సర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్



ముంతాజ్ బొద్దీన్, ఎంపీడీఓ రమేష్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, ఆర్మూర్ డీఐ శేఖర్ వర్మ, నిజామాబాద్ లోకల్ డీఐ శశికుమార్, బోధన్ డివిజన్ డీఐ దత్తు, నిజామాబాద్ ఏడీ కార్యాలయ డీఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు పరిశోధనా కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కమ్మర్‌పల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని పసుపు పరిశోధనా కేంద్రంలో సోమవారం బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఈ కేంద్రంలో శాస్త్రవేత్త డాక్టర్ విద్య ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ





సందర్భంగా వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ సందడిని పంచుకున్నారు. పూజల అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్లుట్లలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 12:(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని సోమవారం వెల్లుట్ల గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి, చొరవతో సబ్ స్టేషన్ మంజూరైన నేపథ్యంలో వెల్లుట్ల, వెల్లుట్లపేట్, వెంకటాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి, హారతులు పట్టి జై కాంగ్రెస్.. జై మదనన్న అంటూ నినాదాలు చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఇది మరో ముందడుగని, ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో సుమారు 70 విద్యుత్ సబ్ స్టేషన్ల మంజూరుకు కృషి చేయడం ఎమ్మెల్యే అభివృద్ధి దార్శనికతకు నిదర్శనమని అన్నారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు రైతులకు, వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనం



చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా,ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధానికి తీర్మానం

**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 12** లింగంపేట మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో మద్యపానం నిషేధిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది, గ్రామ పెద్దలు, యువకుల సహకారంతో మద్యపానం నిషేధాన్ని పాటించాలని నిర్ణయించారు, గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మిన, కొన్న, లక్ష రూపాయల జరిమానా విధిస్తామని తెలిపారు, మద్యపానం చేయడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని అందుకే పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకున్నదని సర్పంచ్ దివిటి రమేష్ తెలిపారు, మద్యపాన నిషేధం



పట్ల గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణిలో 72 ఫిర్యాదులు

♦ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా, ఆయా ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవి తేజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఢిల్లీలో ఇండియా కూటమి

## నిరసనలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి, అక్టోబర్ -12(ప్రజా జ్యోతి)** ఓటర్ల సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై జవాబుదారీతనం కోరుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నాయకులు ఈ నిరసన చేపట్టారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు సంబంధించిన డిమాండ్లను ఈ సందర్భంగా ముందుకు తీసుకువచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. ప్రతి ఓటరుకు న్యాయం జరగాలి, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలి అని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు, ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నూతనంగా ఏర్పాటు చేసిన

## సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్సై



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 12** లింగంపేట మండలంలోని బాయంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆ గ్రామ సర్పంచ్ తో కలిసి ఎస్సై దీపక్ కుమార్ ప్రారంభించారు, ఒక్కో సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్ఐ పేర్కొన్నారు, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ దీపక్ కుమార్ సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి నుంచి తుల్జాపూర్‌కు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న భవానీ మాత పాదయాత్ర

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సంగారెడ్డి నుంచి సాహితీ రాము ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన తుల్జాపురం పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ యాత్ర తాజాగా సదాశివపేట పట్టణానికి చేరుకుంది. సదాశివపేటలోని శ్రీ దుర్గమ్మ గుడి వద్దకు చేరుకున్న పాదయాత్ర బృందం, తొలుత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి ఎర్ర నరసింహా గౌడ్ సన్నిధానంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం, యాత్ర బృందం తిరిగి భవానీ మాత నామస్మరణతో తుల్జాపూర్ వైపుగా తమ ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ పవిత్ర పాదయాత్రలో పరమేశ్వర్ గౌడ్, అజయ్, రవి తదితరులు భక్తులుగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజు గౌడ్, చెన్నాకర్,ఎర్ర వీరేందర్,కనిగిరి కృష్ణ, గురు, రాజన్న తదితర ప్రముఖులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి: అదనపు కలెక్టరు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు పాండు, సంగీత అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి,





వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డివిజన్ల వారీగా సంగారెడ్డి నుంచి 15, నారాయణఖేడ్ నుంచి 2, జహీరాబాద్ నుంచి 2 అర్జీలు అందగా, కలెక్టరేట్‌లో 50 అర్జీలు స్వీకరించారు. అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి అర్జీలు అందలేదు. ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలని అదనపు కలెక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి, హౌసింగ్ పీడీ చలపతిరావు, అదనపు డీఆర్డీఓ బాలరాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అడ్వకేట్ ఆర్. గౌతమి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈ ఎస్.కె. పాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రబీ సాగులో రైతులు పంటల ప్రణాళికపై దృష్టి సారించాలి

♦ రాయికోడ్‌లో రైతు నేస్తం కార్యక్రమం

**రాయికోడ్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** రానున్న రబీ సీజన్‌లో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని,శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులకు వివరించారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రానున్న రబీ సీజన్‌కు ముందస్తు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు సూచించారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తూ,నేల స్వభావం,వాతావరణ పరిస్థితులకు అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంతో పాటు, శాస్త్రీయ సాగు పద్ధతులు,సరైన యాజమాన్య విధానాలను అనుసరించాలని



పేర్కొన్నారు. రైతుల సంక్షేమం,వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. సాగులో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి,వారి సలహాలు,సూచనలను పాటించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు,దేవాదాయ శాఖ చైర్మన్ సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేదార్‌నాథ్ పాటిల్,మండల వ్యవసాయ అధికారి సారిక,వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిలేష్,అర్చన శ్రీ,కల్పనతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభం

♦ శిక్షణ తరగతులను ప్రారంభించిన జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

**సంగారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు చేయూత అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట కేంద్రాల్లో ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు. సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించిన అనంతరం ఉచిత కోచింగ్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సాధన కోసం పోటీపడుతున్న అభ్యర్థులకు జనరల్ స్టడీస్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, కరెంట్ అఫైర్స్ తదితర అంశాల్లో నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు సమయపాలన పాటించి, క్రమం తప్పకుండా శిక్షణకు హాజరువ్వాలని అన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యాన్ని సాధించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు చేయూతనందించి, పోలీసు ఉద్యోగాల సాధనలో సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పట్టుదలతో శ్రమించి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్డీఓ రాజన్న, మున్సిపాల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.











## జాతీయ గట్కా ఛాంపియన్‌షిప్‌కు క్రాంతి పాఠశాల విద్యార్థి

● విద్యార్థిని అభినందించిన చైర్మన్ భగవాన్ రెడ్డి






**సిద్ధిపేట అర్బన్ ,అక్టోబర్ 12 ,(ప్రజాజ్యోతి):** పాఠశాల స్థాయి క్రీడల్లో క్రాంతి పాఠశాల విద్యార్థి ఎల్. భరత్ ప్రతిభ చాటాడు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ గట్కా పోటీల్లో కాంస్య పతకం సాధించి జాతీయస్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యాడు. అండర్-17 బాలుర విభాగంలో ఉమ్మడి పది జిల్లాల నుంచి 35 మంది క్రీడాకారులు పోటీపడగా, భరత్ తన నైపుణ్యంతో టాప్-4లో నిలిచాడు. ఈ ప్రదర్శనతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఎనిమిది మంది క్రీడాకారుల్లో చోటు దక్కించుకున్నాడు. జాతీయస్థాయికి ఎంపికైన భరత్‌ను క్రాంతి పాఠశాల చైర్మన్ భగవాన్ రెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయిలో పతకం సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమన్నారు. జాతీయస్థాయి పోటీల్లోనూ విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ముహమ్మద్ వహీదుద్దీన్‌కు టీచర్ ఎక్సలెన్స్ అవార్డు




**సిద్ధిపేట అర్బన్ ,అక్టోబర్ 12 ,(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయుడిగా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, కవిగా, రచయితగా సాహిత్య రంగంలో తనదైన గుర్తింపు పొందుతున్న ముహమ్మద్ వహీదుద్దీన్‌కు అరుదైన గౌరవం దక్కింది. విద్యా రంగానికి అందిస్తున్న సేవలు, సాహిత్యం పట్ల ఆయనకున్న ఆసక్తిని గుర్తిస్తూ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు--2026తో సత్కరించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5న తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలోని మహవీర్ బుద్ధ భగవాన్ ఆడిటోరియంలో ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యా, సాహిత్య రంగ ప్రముఖుల సమక్షంలో వహీదుద్దీన్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు మారం పవిత్ర, పావని, శారద ఎడ్యుకేషన్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పట్నం కమలా మనోహర్, తెలంగాణ రాష్ట్ర శారద ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్ సుజాత తదితరులు ఆయనకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. హిందీ ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న వహీదుద్దీన్, మరోవైపు తెలుగు సాహిత్యంపై మక్కువతో రచనలు చేస్తున్నారు. సమాజంలో చైతన్యం పెంపొందించడం, మానవీయ విలువలను చాటిచెప్పడం, ధార్మిక అంశాలు, విద్య ప్రాధాన్యతను వివరించడం వంటి ఇతివృత్తాలతో తన రచనా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. విద్యాబోధనతో పాటు సాహిత్య రంగంలోనూ సేవలందిస్తున్న ఆయనకు ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్నిచ్చింది.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

● సీపీ రష్మి పెరుమాళ్





**సిద్ధిపేట,అక్టోబర్ 12 ,(ప్రజాజ్యోతి)** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ సూచించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ, పార్శిల్ డెలివరీ పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీ, పిన్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, పబ్లిక్ వై-ఫై వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించడంతో పాటు, సోషల్ మీడియాలో వ్యక్తిగత, ప్రయాణ వివరాలను బహిర్గతం చేయవద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## ప్రజావాణికి మూడు దరఖాస్తులు

● తొగుట ఎంపీడీఓ పివి నరసింహా రెడ్డి




**తొగుట, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రజావాణి సరైన వేదిక అని తొగుట ఎంపీడీఓ పి.వి. నరసింహా రెడ్డి తెలిపారు. తొగుట మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రజావాణిలో మొత్తం మూడు దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో పి.వి నరసింహా రెడ్డి తెలిపారు. వచ్చిన మూడు దరఖాస్తులలో, రెండు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఒకటి రెవెన్యూ సమస్య పరిష్కరించాలని రాగా మొత్తంగా మూడు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజావాణి లో అందించినట్లయితే వాటిని అధికారులు స్వీకరించి సమస్యలకు పరిష్కారం చూపించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మురికి కాలువ నిర్మాణం పూర్తి.. ప్రజలకు ఇబ్బందులు తొలగింపు..

● సర్పంచ్ ఎలుముల మహేశ్వరి దేవరాజు



**మిరుదొడ్డి, అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి):** మిరుదొడ్డి గ్రామంలోని 14వ వార్డులో కోఆపరేటివ్ బ్యాంకుకు వెళ్లే దారిలో మురికి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరి దేవరాజు తెలిపారు. సోమవారం నూతనంగా నిర్మించిన కాలువను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత తొమ్మిది, పది సంవత్సరాలుగా మురికి కాలువ నిర్మాణం, నిర్మాణం లేకపోవడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కోఆపరేటివ్ బ్యాంకుకు వచ్చే రైతులు, యూరియా తదితర వ్యవసాయ సరుకులు తీసుకొచ్చే లారీల రాకపోకలకు కూడా ఇబ్బందులు కలిగేవని పేర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం తక్కువ సమయంలోనే పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించిందన్నారు. ఈ కార్యక్రమం లో 14వ వార్డు సభ్యుడు పిట్ల ప్రశాంత్, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల దగా ఉత్సవాలు

● ఓటమి భయంతోనే హరీశ్‌రావు కొత్త డ్రామా



**సిద్ధిపేట రూరల్ ,అక్టోబర్ 12 ,(ప్రజాజ్యోతి):** అభివృద్ధి ముసుగులో సిద్దిపేటలో దోపిడీ జరిగిందని బీజేపీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి లింగాల జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. పదేళ్ల జిల్లా ప్రస్థానాన్ని సంబరాలుగా చూపడం కంటే, ఆ కాలంలో ప్రజలకు జరిగిన నష్టాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదనే భయంతోనే ఎమ్మెల్యే హరీశ్‌రావు సంబరాల పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలోని లిక్కర్ గోదాంలో లేబర్ ఉద్యోగాల పేరుతో హరీశ్‌రావు అనుచరులు డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. స్థానికుల కంటే స్థానికేతరులకే ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్నారనే విమర్శలపైనా స్పందించాలన్నారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు, కాల్వల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు వేర్వేరు విధానాల్లో పరిహారం చెల్లించారంటూ ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలను సురక్ష పేరుతో బినామీ ఏజెన్సీ ద్వారా అధిక మొత్తాలకు విక్రయించారన్న ఆరోపణలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో భాగంగానే జరుగుతాయని, వాటిని తన వ్యక్తిగత ఘనతగా చెప్పుకోవడం సరికాదన్నారు. పైపై మెరుగులతోనే అభివృద్ధి జరిగినట్లు ప్రచారం చేసుకోవడం తగదని విమర్శించారు. సిద్దిపేట పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగినన్ని నిధులు రాలేదని, కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ద్వారా వచ్చిన నిధులతోనే అనేక పనులు చేపట్టారన్నారు. అమృత్ పథకం కింద చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లోనూ అవకతవకలు జరిగాయంటూ ఆరోపించారు. ఈ ఆరోపణలపై సంబంధిత నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించే దిశగా ప్రజల్లోకి వెళ్తామని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ మండల ఉపాధ్యక్షుడు గుర్రం రాజిరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు తాడేపు కమ్మ శ్రీనివాస్, మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కలకుంట్ల నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకుడు పాపగారి కనకయ్య, కిసాన్ మోర్చా మండల నాయకుడు మొకిల్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు ● తొగుట మండలం లింగంపేట, కాన్గల్ గ్రామ కాంగ్రెస్ కమిటీల ఎన్నిక





**తొగుట, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని నూతనంగా ఎన్నికయిన గ్రామ కమిటీ అధ్యక్షులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు సూచించారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తొగుట మండలంలోని లింగంపేట, కాన్గల్ గ్రామ పార్టీ అధ్యక్షులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఎన్నుకొన్నారు. లింగం పేట నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా యాసరేణి మహేందర్, కాన్గల్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మాధవరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పంది రాజు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నూతన రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్ తో పాటు మహిళా సాధికారిత దిశగా మహిళా సంఘాలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పరిచి ఆర్టీసీ బస్సులు యజమానులను చేయడం వంటి విప్లవాత్మక మైన నిర్ణయాలు తీసుకున్నామని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ వాటి వల్ల ప్రజలకు ఎంత మేరకు లబ్ది చేకూరుతుందో అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని నిరూపిస్తామని, నూతనంగా ఎన్నికయిన గ్రామ కమిటీ సభ్యులు ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పీట్ల సత్తయ్య, మండల ఉపాధ్యక్షులు మజ్జిగ వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి పేట సర్పంచ్ రాంపురం రమేష్, లింగంపేట సర్పంచ్ గౌడుగు జయమ్మ నర్సింలు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ

● బతుకమ్మ చెరువు కట్ట వద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి, ఎల్ఈడి లైట్లు ఆ మార్చిన సర్పంచ్ మద్దెల వనజ స్వామి





**దౌల్తాబాద్, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అని సర్పంచ్ మధ్యలో వనజ స్వామి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో బతుకమ్మ చెరువు వద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి ఎల్ఈడీ లైట్లు అమర్చామన్నారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలు ప్రారంభమవుతాయని అందుకు ఆడపడుచులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ స్తంభాలను, ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసుకొని విద్యుత్ కాంతులను వెలిగిస్తామని తెలియజేశారు. గ్రామంలో బతుకమ్మ మెట్ల వద్ద పెయింటింగ్ వేసి చెరువు కట్టను సుందరీ కారణంగా మార్చి విద్యుత్ కాంతులతో మెరిపిస్తున్నామన్నారు. గ్రామంలో ఎక్కడ సమస్యలు ఉన్న అక్కడికి వెళ్లి వెంబడే సమస్యలను పరిష్కారం చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఆడపడుచులు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం కోసం విద్యుత్ కాంతులను వెలిగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కర్రె మహేష్, దుర్గని నర్సింహులు, నట్ట లింగం, మంత్రి కర్ణాకర్ మధుసూదన్, మల్లేష్, శంకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ఐటీఐల్లో ఐదో విడత ప్రవేశాలకు అవకాశం

● అక్టోబర్ 15 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు



**కొండపాక, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లలో 2026--27 విద్యా సంవత్సరానికి ఐదో విడత ప్రవేశాలకు అవకాశం కల్పించినట్లు కుకునూరుపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకట్ రమణ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 12 నుంచి 15 వరకు ఎఎ.ఈఁ.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 13 నుంచి 15 వరకు వాక్-ఇన్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు, 2026 ఆగస్టు 1 నాటికి 14 ఏళ్లు నిండిన వారు అర్హులని తెలిపారు. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం కుకునూరుపల్లి ప్రభుత్వ ఐటీఐ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## ధర్మారంలో వ్యక్తి ఆత్మహత్య



**మిరుదొడ్డి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):** మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కాంతుల యాదయ్య (51) సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, మద్యానికి బానిసై తీవ్ర మనోవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న మిరుదొడ్డి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ సతీష్ తెలిపారు.

### రెండవ రోజు గాయత్రి దేవీ

## అవతారంలో అమ్మవారి దర్శనం

ఓం శ్రీ మాత్రేనమః

● పూజలో పాల్గొన్న వల్లకాటి నాగశేఖర్ రమ్య దంపతులు



**మర్కూక్ అక్టోబర్ 12(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు వల్లకాటి నాగశేఖర్ రమ్య దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని పురోహితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గాయత్రిదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి టోకెన్ చీర 101రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటాక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపారు. ఈ కార్యక్రమంలో శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- ప్రజలకు రేషన్ సేవలు మరింత సులభంగా అందాలి
- చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 12 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో అర్హులైన గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్, కొత్తపల్లి సర్పంచ్ జంబుల రజిత నర్సింహులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్,స్థానిక ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మీ పని కావాలా...? మా ఆఫీస్‌కు ఏదైనా ఇచ్చి వెళ్ళండి

- జియో ఫైబర్ రీచార్జ్ చెయ్యడానికి డబ్బులు ఇయ్యండీ అని నిర్మొహమాటంగా అడుగుతున్న అధికారులు .
- కార్యాలయానికి తెల్ల బట్టలు వేసుకుని వచ్చావా..? ఎంతో కొంత బొక్క పడ్డట్లే.




**కోటపల్లి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి) :** కోటపల్లి మండల ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పని కావాలంటే ఇప్పుడు ట్రెండ్ మారింది డబ్బులతో పాటు కార్యాలయంలో ఉన్న ఏదైనా పెండింగ్ బిల్లులు చెల్లిస్తే చాలు మీ పని సజావుగా అయిపోతుంది జియో ఫైబర్ రీచార్జ్, సీసి కెమెరాలు, వాల్ రిపేరింగ్, లేదా బీరువాలు వంటి ఇతరత్రా వస్తువులు అందజేస్తే చాలు, ముఖ్యంగా ఎమ్మార్వో, ఆఫీస్ ఐతే డైరెక్ట్ గా ఫలన దానికి అవసరం ఉన్నాయ్ అవి తీర్చి వెళ్ళండి అని మొకం మీదనే చెప్పడం మరీ విడ్డూరంగా ఉంది రోజు బయటకెళ్ళనిదే పూట గడవని అమాయకపు జనాలను సైతం వదలకుండా ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు కనీసం ఇన్స్టల్ మ్మెంట్లో వస్తువులు అమ్ముకునే వారిని కూడా వదలడం లేదు చంటం ముందు అందరూ సమానులే అన్నట్లు కార్యాలయానికి వచ్చారా ఎంతో కొంత చెల్లించి వెళ్లాల్సిందే తెల్ల బట్టలు వేసుకుని వస్తె మరీనూ ఈ చిన్న చిన్న వసూళ్లే కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు దరిద్రమైన పేరును తెచ్చిపెడుతున్నాయి అధికారులున్నది ప్రజలకు సేవలు చేయ్యడానికి ఈ ....,? వసూళ్లు ఎందుకు చేస్తారు వాళ్లకు సకాలంలో జీతాలు రావడం లేదా....? అని ప్రజలు ప్రభుత్వ అధికారుల పనితీరు ప్రవర్తనపై అసంతృప్తిని కనబరుస్తున్నారు.

## జపాన్ ఉద్యోగాలకు తెలంగాణ యువతకు శిక్షణ




**హైదరాబాద్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** జపాన్‌లో ఉద్యోగావకాశాలు అంది పుచ్చుకునేలా తెలంగాణ యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామని కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఐదేళ్లలో 45 లక్షల మందికి శిక్షణ లక్ష్యమన్నారు. నగరంలో జరిగిన హైదరాబాద్ జపాన్ ఫెస్టివల్-26లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 169 జపాన్ కంపెనీలు పనిచేస్తున్నాయని, టామ్ కామ్ ద్వారా 16 దేశాల్లో 14,500కు పైగా ఉద్యోగావకాశాలు కల్పించామని మంత్రి తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, తయారీ రంగాల్లో జపాన్‌తో సహకారానికి అవకాశాలు ఉన్నాయన్నారు. హిరోషిమా ప్రిఫెక్చర్ అసెంబ్లీ చైర్మన్ తకాషి నకమోటో, జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకహాషి, హిరోషిమా వైస్ గవర్నర్ తోరు యోషిమత్సు, మియోషి డిప్యూటీ మేయర్ తెరువో యమజాకి, జె.క్లెయిర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కజుకి తకానో, హైదరాబాద్ జపనీస్ అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్.ఫురుటా, కిటోలిట్ రోబోటిక్స్ వ్యవస్థాపకుడు కశ్యప్ వరుణ్, నారా జపాన్ హబ్ వ్యవస్థాపకుడు డా.బి.రామ భద్ర, సహ వ్యవస్థాపకుడు బి.నాగనాథ్ పాల్గొన్నారు. జపాన్ సాంస్కృతిక ప్రదర్శనలు, ఇన్నోవేషన్ హ్యాకథాన్ అవార్డులు ఆకట్టుకున్నాయి.

## పడకల్ సమస్యలపై పాదయాత్ర ప్రజావాణిలో వినతి



**తలకొండపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని పడకల్ ఉమ్మడి గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు పడకల్ నుంచి తలకొండపల్లి వరకు పాదయాత్ర చేపట్టి ప్రజావాణిలో ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు.గ్రామంలో విద్యుత్ లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని,పశువులకు వైద్య సేవలు అందించేందుకు పశువైద్యుడిని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రజలు,విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులు తొలగించేందుకు సరైన బస్సు సౌకర్యం కల్పించాలని, తలకొండపల్లి నుంచి పడకల్ వయా రావిచ్చేడు వరకు రోడ్డు విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెంటయ్య, దేవుని పడకల్ సర్పంచ్ అనిత మల్లేష్, మాజీ సర్పంచ్ రమేష్, వార్డు మెంబర్లు చౌటి విజయ్ కుమార్, విమల, రవి, నరసింహ, రమేష్, జైహింద్, పర్వతాలు, బాబు రెడ్డి, రాఘవేందర్, మహేష్, మణి వర్ధన్, నైతిక్ కుమార్, జంగయ్య, చెన్నయ్య, కాన్సిరాం తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ వైద్య పట్టభద్రుల ఇంటర్న్ షిప్ తో వెట్టిచాకిరీ..!

- శిక్షణ కాలంలో మాకి శిక్షలెందుకు - తాండూరు జిల్లా ఆసుపత్రి వద్ద జూనియర్ దాక్టర్ల నిరసనలు
- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి - ఎఫ్ఎంజీ, ఐఎంజీ ల మధ్య తేడాలెందుకు!







**తాండూరు అక్టోబర్ 12 ప్రజా జ్యోతి :** ఐదేళ్లపాటు వివిధ దేశాలలో యంబి బి ఎస్ వైద్య విద్యను పూర్తిచేసిన విదేశీ వైద్య పట్టభద్రుల (ఎఫ్ఎంజి)ఇంటర్న్ షిప్ లో భాగంగా వైద్య సేవలు అందిస్తున్న విదేశీ వైద్య పట్టభద్రులకు చెల్లించే స్టైఫండ్ విషయంలో తీవ్ర అవమానానికి గురిచేస్తుందని ఆందోళన వ్యక్తం పరిచారు. కేవలం నెలకు రూ 5000 చెల్లించడం ఏంటని ప్రశ్నించారు. మేము చేసే వైద్య సేవలకు రోజుకు 166 రూపాయలు మాత్రమే వస్తుందని ఆందోళన వ్యక్తపరిచారు. దేశంలో అవకాశము లేకపోవడంతోనే విదేశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశామని అందులో మేము చేసిన తప్పేంటి అంటూ ఆవేదన వ్యక్తపరిచారు. సోమవారం రోజు తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ముందు కొడంగల్ ఆసుపత్రి లో ఇంటర్న్ షిప్ కొనసాగిస్తున్న వైద్య పట్టభద్రులు నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాలో ఏం తక్కువ ఉందని తేడాలు చూపిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడం కోసమే ఇంటర్న్ షిప్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు.

ఎఫ్ఎంజిఈ ఇంటర్న్ షిఫ్ వైద్య పట్టబద్రులు కొనసాగిస్తున్న శాంతియుత నిరసన ధర్నా ఐదవ రోజుకు చేరుకుందని చెప్పారు. సమానమైన పనికి సమానమైన స్టైఫండ్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఎందుకు స్పందించడం లేదని గుర్తు చేశారు. ఇప్పటి వరకు కూడ ఉన్నతాధికారుల నుంచి సంతృప్తికరమైన సమాధానం రాలేదని ఆందోళన వ్యక్తపరిచారు. సమానత్వంపై వైద్య విద్యా డైరెక్టర్ నుంచి జీవో వచ్చే వరకు నిరసన కొనసాగుతుందని హెచ్చరించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు చెల్లించే స్కాలర్షిప్ విషయంలో ఎన్ఎంసి మార్గదర్శకాలను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తుండగా, తెలంగాణ రాష్ట్రంలో ఎన్ఎంసి మార్గదర్శకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తున్న జిల్లాలో జీఎంసీ వికారాబాద్, జీఎంసీ కొడంగల్ (తాండూరు) అనే రెండు జీఎంసీ కళాశాలలు ఉన్నప్పటికీ, ఈ రెండు జీఎంసీలలోనూ స్కాలర్షిప్ చెల్లింపులో సమానత్వంతో కాకుండా వివక్ష చూపుతున్నారనేది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మేము చేస్తున్న వైద్య వృత్తిలో ఏమాత్రం తేడా లేనప్పుడు స్టైఫండ్ విషయంలో తేడాలు చూపించొద్దని కోరుతున్నట్లు స్పష్టం చేశారు. పరోక్షంగా శ్రమ దోపిడీ చేయిస్తూ నెలకు రూ 5000 చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విదేశీ వైద్య పట్టభద్రులలో శ్రీపాద్ రెడ్డి, పృథ్వీ, భువనేశ్వరి, ప్రణతి, అనిల్, అరవింద్, యాదవ్, ముఖీత్, శ్రీ రామ్, రేష్మా, మౌనిక, హారిక, మలీహా, రవి, కిరణ్, తనీష్, సూర్య వంశీ, సిద్ధార్థ సాగర్, సంజు, ప్రభాకర్, అబ్దుల్ కరీం, పంతుల్, అరవింద్ తదితరులు ఉన్నారు.

## జీవో నంబర్ 25ను సవరించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి

పిఎస్‌హెచ్ఎంఏ-టీజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉస్మాన్ అలీ



**పరిగి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి, పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం జీవో నంబర్ 25ను వెంటనే సవరించాలని ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ తెలంగాణ (పీఎస్‌హెచ్ఎంఏ-టీజీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ అలీ కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ఉపాధ్యాయులపై పనిభారాన్ని తగ్గించేందుకు తగిన సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకాలకు స్పష్టమైన నిబంధనలు రూపొందించాలని సూచించారు. 20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులను, 21 నుంచి 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ముగ్గురు ఉపాధ్యాయులను, 41 నుంచి 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో నలుగురు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. 50 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని తప్పనిసరిగా నియమించాలని తెలిపారు. అదేవిధంగా 60 మందికి పైగా విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టును మంజూరు చేసి, ప్రధానోపాధ్యాయు లను నియమించాలని విజ్ఞప్తి చేశారు. 80 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ అందించేందుకు ప్రత్యేకంగా వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించాలని సూచించారు.

ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి 1:20గా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉస్మాన్ అలీ కోరారు. ఈ మార్పులు అమలైతే ప్రాథమిక విద్యా వ్యవస్థ బలోపేతం కావడంతోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## టెంపుల్ రాక్ ఎన్‌క్లేవ్‌లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

- రూ.25 లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో నిర్మాణ పనులు ప్రారంభం
- రూ.303 కోట్లతో కంటోన్మెంట్‌లో పలు అభివృద్ధి పనులు: బానుక నర్మద మల్లికార్జున్








**బోయిన్ పల్లి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ఆరో వార్డు టెంపుల్ రాక్ ఎన్‌క్లేవ్‌లో రూ.25 లక్షల బోర్డు నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటోన్మెంట్ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో రూ.303 కోట్లతో కంటోన్మెంట్ వ్యాప్తంగా బీటీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.స్థానిక పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ సహకారంతో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని ఎంపీ ఈటల రాజేందర్ వీడియో కాల్ ద్వారా వీక్షించడంతో పాటు కాలనీ వాసులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు ప్రతీక్ జైన్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అధ్యక్షుడు మురుగేషన్‌తో పాటు శ్రీనివాస్ గౌడ్, అమర్ షా, శశికాంత్, జలాన్, సదానంద రెడ్డి, నీలాన్, మొహియొద్దీన్, శ్రీనివాస్, చంద్రారెడ్డి, శర్మ, ఉత్తమ్ చాంద్, రేవతి, వేణుగోపాల చారి తదితరులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి





### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 12,(ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ మాలతి తో కలిసి అదనపు కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం లో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 88 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్‌లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వసంత్ సీడ్స్ వారి పత్తి క్షేత్ర ప్రదర్శన




**కోటపల్లి అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** కోటపల్లి మండలం అన్నసాగర్ గ్రామంలో వసంత్ సీడ్స్ వారి వీర 22 అనే పత్తి సీడ్ రకం యొక్క క్షేత్ర నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కంపెనీ రీజినల్ మేనేజర్ శివ శంకర్ రెడ్డి మరియు సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని రైతులకు పత్తి రకాలపై అవగాహన కల్పించడం జరిగింది ప్రస్తుతం ఉన్న ఈ వర్షదార ప్రభావం వల్ల తొందరగా వచ్చి అధిక దిగుబడి నుంచే విరాట్ 22 రకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవాని ట్రేడర్స్ ప్రొప్రైటర్ బసవలింగం, ఇతర డీలర్లు శేఖర్, శ్రీనివాసరావు మరియు అన్న సాగర్, సల్బత్తాపూర్, బుగ్గాపురం, లింగంపల్లి, ఎన్నారం గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## దుర్గామాత సన్నిధిలో చేగూర్ ఉపసర్పంచ్ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..!



**నందిగామ, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్ తన కుమారుడితో కలిసి స్థానికంగా కొలువుదీరిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శివశంకర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో మన చేగూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ప్రతి ఏటా దసరా నవరాత్రులు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. యువత అంతా భక్తి మార్గంలో నడుస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. తండ్రి కొడుకులు ఒకేలాంటి సాంప్రదాయ దుస్తుల్లో చేతులు జోడించి అమ్మవారిని వేడుకున్నారు.

## వీర్లపల్లిలో భక్తి పారవశ్యం - దుర్గామాతకు సర్పంచ్ సిందం పాండు ప్రత్యేక పూజలు



**నందిగామ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** నందిగామ మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో:శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వీర్లపల్లి గ్రామంలో భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి. గ్రామ సర్పంచ్, సిందం పాండు ఆధ్వర్యంలో స్థానికంగా కొలువుదీరిన శ్రీ దుర్గామాత అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారికి పూలతో అలంకరణ, కుంకుమార్చన, కొబ్బరికాయలు కొట్టి, మంగళహారతులు ఇచ్చారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ సిందం పాండు మాట్లాడుతూ... "దుర్గామాత ఆశీస్సులతో మన వీర్లపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక. గ్రామ యువత, పెద్దలు అందరూ కలిసికట్టుగా ఉండి ఈ ఉత్సవాలను విజయవంతం చేయడం చాలా సంతోషంగా ఉంది. అమ్మవారి దయతో గ్రామానికి ఎలాంటి ఆపద రాకుండా కాపాడాలని కోరుకున్నాను" అని అన్నారు.

ఈ పూజా కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది.

# కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు..!

## పెయిన్‌కిల్లర్స్ దీర్ఘకాలిక వాడకంతో ప్రమాదం

## మెడికవర్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్లు వేణుగోపాల్, రాకేష్

కరీంనగర్ టౌన్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ): ఆర్థరైటిస్ (కీళ్ల వాతం) సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రాకేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు . ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా సోమవారం మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కీళ్లలో వాపు, నొప్పి, బిగుతు, కదలికల్లో ఇబ్బందులు కలిగించే పరిస్థితులను ఆర్థరైటిస్ అంటారని తెలిపారు. ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ సహా పలు రకాలుగా ఇది కనిపిస్తుందన్నారు. వయసు పెరగడం, కీళ్లపై అధిక ఒత్తిడి, అధిక బరువు, గతంలో కీళ్లకు గాయాలు కావడం, రోగనిరోధక వ్యవస్థలో మార్పులు వంటి కారణాలతో ఈ సమస్య తలెత్తవచ్చన్నారు. ఆర్థరైటిస్‌తో నడవడం, మెట్లు ఎక్కడం, కూర్చుని లేవడం వంటి రోజువారీ పనులు కూడా బాధాకరంగా మారుతాయన్నారు. ఆర్థరైటిస్ తీవ్రత, కీళ్లకు జరిగిన నష్టం, రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి




చికిత్స నిర్ణయిస్తారని... ప్రారంభ దశలో వైద్యుల సూచనల మేరకు మందులు, ఫిజియోథెరపీ, తగిన వ్యాయామాలు, బరువు నియంత్రణతో ఉపశమనం పొందవచ్చన్నారు. వ్యాధి ముదిరి కీళ్లలో తీవ్రమైన నష్టం ఏర్పడి, మందులు, ఇతర చికిత్సలతోనూ నొప్పి తగ్గకపోతే శస్త్రచికిత్సను పరిశీలిస్తామన్నారు. అవసరమైన సందర్భాల్లో మోకీలు లేదా తుంటి కీలు మార్పిడి శస్త్రచికిత్సతో నొప్పి తగ్గి, కదలికలు మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు. నొప్పి తగ్గించే మందులను వైద్యుల సలహా లేకుండా తరచుగా వాడటం వల్ల కడుపులో అల్సర్లు, రక్తస్రావం, మూత్రపిండాలు, గుండె సంబంధిత సమస్యల ముప్పు పెరగవచ్చన్నారు. అదే సమయంలో నొప్పిని నిర్లక్ష్యం చేయడం వల్ల కదలికలు తగ్గి రోజువారీ జీవితంపై ప్రభావం పడుతుందని తెలిపారు. బరువు అదుపులో ఉంచుకోవడం, కీళ్లపై అధిక ఒత్తిడి పడకుండా చూడటం, వైద్యుల సూచనలతో వ్యాయామం చేయడం, మందులను సూచించిన విధంగానే వాడటం ద్వారా సమస్యను నియంత్రించుకోవచ్చని సూచించారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్‌కుమార్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 138 దరఖాస్తులు

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి ): ప్రజావాణి కార్యక్రమానికి 138 దరఖాస్తులు వచ్చాయి. పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శాఖల వారీగా సమీక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి) సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తంగా 138 దరఖాస్తులు ప్రజల నుండి అందగా వాటి పరిష్కారానికి వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. ముఖ్యంగా పోలీస్, పంచాయతీ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్, ఎలక్ట్రిసిటీ, కార్పొరేషన్ శాఖల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ కార్యాలయాలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్ఓ స్వామి, ఆర్డీవో షర్మిల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సి పి గౌస్ ఆలంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగుల జేఏసీ

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి ) పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్‌ను ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జూనియర్ పంచాయతీ




కార్యదర్శుల పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులకు వెరిఫికేషన్‌ను ప్రాధాన్యత ప్రాతిపదికన త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉద్యోగుల సమస్యపై సానుకూలంగా స్పందించిన కమిషనర్‌కు దారం శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగుల జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్విందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, లవకుమార్, జీవన్ రెడ్డి, అజయ్, ఆనంద్, రాకేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణం 11వ వార్డు ముష్టి పెల్లికి చెందిన దాసరి అరుణ వేముల సత్యవ లకు



చెందిన ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ ను పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు చేతుల మీదుగా భూమి పూజ చేశారు ఈ సందర్భంగా సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పట్టణ కేంద్రంలో గ్రామాలలో ఇండ్లు లేని వారు ఉండకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని వారి గౌరవాన్ని కాపాడుతుందని ఈ సందర్భంగా తెలిపారు వేల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని దసరా వరకు రెండో విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు వస్తాయని నిరుపేదలకు ప్రజలకు గూడు నీడ కల్పించాలన్నది ప్రభుత్వ ప్రభుత్వ లక్ష్యమని ప్రజల ఆశను నెరవేరుస్తున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు వరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుందన్నారు ఇందిరమ్మ ఇళ్లతో పాటు బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వారికి బాసడగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వంతడుపుల రాము వార్డు అధ్యక్షులు వంగరి అనిల్ ఆకని సతీష్ ఆడెపు పల్లపు శ్రీను ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు ఏం డి కలీం కొండ ప్రకాష్ మ్యాన పద్మనాభం సత్యనారాయణ సృజన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న క్షేత్రంలో దాతల ఉదారత..

### అన్నప్రసాద ట్రస్టుకు రూ.1,01,116 విరాళం

వేములవాడ,అక్టోబర్,12:ప్రజాజ్యోతి: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద ట్రస్టుకు భక్తులు విరాళాలు అందజేసేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగా, పెద్దిరెడ్డి జయవర్ధన్ రెడ్డి, గ్రీష్మారెడ్డి దంపతులు తమ కుమారుడైన పెద్దిరెడ్డి రుగ్వేద్ రెడ్డి



రుగవేద రెడ్డి పెద్దిరెడ్డి పేరు మీద శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద ట్రస్టు నిమిత్తం రూ. 1,01,116/- (లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు దాతలు సమర్పించిన విరాళం చెక్కును ఆలయ ఏఈఓ లక్ష్మణ్ రావుకి అందజేయడం జరిగింది. స్వామి వారి నిత్యన్నదాన సేవలకు విరాళం అందించిన దాతలను ఈ సందర్భంగా ఆలయ అధికారులు అభినందించారు.

## కోరుట్ల రవాణా శాఖలో ఏజెంట్ల దందాకు అడ్డుకట్ట పడిందా?

### ఏసీబీ దాడుల తర్వాత మారని పరిస్థితులపై ప్రజల్లో చర్చ..

### ఒక్కో ఏజెంట్‌కు ఒక్కో కోడ్ అంటూ ఆరోపణలు!

కోరుట్ల, అక్టోబర్ 12 ప్రజాజ్యోతి: కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించిన అనంతరం అక్కడి పరిస్థితుల్లో మార్పు వచ్చిందా? ఏజెంట్ల ద్వారా జరిగే పనులకు అడ్డుకట్ట పడిందా? లేక పాత పద్ధతులే కొనసాగుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.రవాణా శాఖ కార్యాలయంలో వాహనాల రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్సులు తదితర సేవల కోసం వచ్చే ప్రజలకు పారదర్శకంగా సేవలు అందుతున్నాయా లేదా అన్నది అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. కార్యాలయంలో ఏజెంట్ల పాత్ర ఎంతవరకు ఉంది? ప్రభుత్వ నిర్ణయించిన రుసుములకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

### ఒక్కో ఏజెంట్‌కు ఒక్కో కోడ్.. ఏమిటీ వ్యవహారం?

కార్యాలయంలో ఏజెంట్లకు ప్రత్యేక కోడ్లు కేటాయించి పనులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కోడ్ల వెనుక ఉన్న వ్యవహారం ఏమిటి? వాటిని ఎవరు కేటాయించారు? వాటి ఆధారంగా ఎలాంటి సేవలు అందిస్తున్నారు? అనే అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన అధికారిక ఆధారాలు, సంబంధిత అధికారుల వివరణ వెలుగులోకి రావాల్సి ఉంది.

### – నెలకు లక్షల రూపాయల మామూళ్లు?

రవాణా శాఖ కార్యాలయంలో నెలవారీగా లక్షల రూపాయల మేర మామూళ్లు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు కూడా చర్చకు వస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే వాటి వెనుక ఎవరున్నారు? డబ్బులు ఎవరి నుంచి ఎవరికీ చేరుతున్నాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సి ఉంది. ఆరోపణల తీవ్రత దృష్ట్యా సంబంధిత రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, మధ్యవర్తుల పాత్రపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### – ఏసీబీ దాడుల ఉద్దేశం నెరవేరిందా?

అవినీతిని అరికట్టడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంచడం, సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ఏసీబీ చర్యల ప్రధాన లక్ష్యాలు. అయితే దాడుల అనంతరం కూడా అక్రమ వసూళ్లపై ఆరోపణలు వినిపిస్తుంటే,



క్షేత్రస్థాయిలో పరిస్థితులను మరోసారి సమీక్షించాల్సిన అవసరం ఏర్పడుతుంది.
కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలపై ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఏజెంట్ల పాత్రను పరిశీలించడంతో పాటు, ప్రభుత్వ రుసుముల వివరాలను ప్రజలకు స్పష్టంగా అందుబాటులో ఉంచాలి. అదనపు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వాటిని విచారించి, ఆధారాలు లభించిన పక్షంలో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

### – ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి

ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు తమ పనుల కోసం అనవసరంగా మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండకూడదు. నిర్ణీత రుసుములతోనే సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి. ఏసీబీ దాడుల అనంతరం కోరుట్ల రవాణా శాఖలో ఎలాంటి మార్పులు వచ్చాయి? ఏజెంట్ల వ్యవస్థపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? నెలవారీ మామూళ్ల ఆరోపణల్లో వాస్తవాలేమిటి? అనే అంశాలపై సంబంధిత శాఖ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.ప్రజల ప్రశ్న ఒక్కటే.. ఏసీబీ దాడులతో అక్రమాలకు నిజంగా అడ్డుకట్ట పడిందా? లేక దాడుల తర్వాత కూడా ఆరోపణలు కొనసాగుతున్నాయా? ఈ ప్రశ్నలకు అధికారిక విచారణ, ఆధారాలు, సంబంధిత అధికారుల స్పందన ద్వారానే స్పష్టత రానుంది.

## ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగిస్తే సహించేది లేదు

### కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఖయ్యూం డిమాండ్

కోరుట్ల, అక్టోబర్ 12 ప్రజాజ్యోతి దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రతి పౌరుడి ఓటు హక్కుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఖయ్యూం అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించబడకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని, ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చూడాలని ఖయ్యూం అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించే విషయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, సరైన ధ్రువీకరణ లేకుండా ఎవరినీ ఓటు హక్కుకు దూరం చేయకూడదని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో తప్పులు ఉన్నట్లయితే వాటిని పారదర్శకంగా సరిదిద్దాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు.



### – ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

కేంద్ర ఎన్నికల సంఘం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగబద్ధ సంస్థ అని ఖయ్యూం పేర్కొన్నారు. ఎన్నికల సంఘంపై ప్రజలకు నమ్మకం ఉండటం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని అన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి రాజకీయ పక్షపాతానికి తావులేకుండా, ప్రతి రాజకీయ పార్టీకి సమాన అవకాశాలు కల్పిస్తూ ఎన్నికల సంఘం పనిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు తలెత్తితే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల పేర్ల తొలగింపుపై వస్తున్న ఆరోపణలను సంబంధిత అధికారులు తీవ్రంగా పరిగణించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయనే ఫిర్యాదులు అందితే వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో తెలుసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, పేర్లు తొలగించబడిన అర్హులైన ఓటర్లకు నిబంధనల ప్రకారం మళ్లీ నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.

### – ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే విద్యార్థులపై నిర్బంధం సరికాదు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్య హక్కుల కోసం నిరసనలు చేస్తున్న విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు, ప్రతిపక్ష నాయకుల పట్ల ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని ఖయ్యూం అన్నారు. నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో భాగమని, శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే వారిపై అనవసరమైన నిర్బంధ చర్యలు చేపట్టడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.విద్యార్థులు తమ సమస్యలను, ప్రజలకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పుడు వారి వాదనలను వినాలని అన్నారు. శాంతియుత నిరసనలకు అవకాశం కల్పిస్తూ, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులపై లాఠీచార్జీలు, అక్రమ కేసులు నమోదయ్యాయనే ఆరోపణలు ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### – ఓటు చోరీ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి

ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం ఉండాలని ఖయ్యూం అన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని రాజకీయ వివాదంగా మాత్రమే చూడకుండా, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా తయారీ నుంచి సవరణల వరకు ప్రతి దశలో పారదర్శకత పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వివరాలు వెల్లడించాలని కోరారు.
అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పొరపాట్ల కారణంగా ఓటు హక్కు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర ఎంతో కీలకమని, ప్రజల తీర్పును గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు.

### – ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బాధ్యత వహించాలి

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజల్లో తలెత్తుతున్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉందని ఖయ్యూం అన్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాలని, ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థి సంఘాలు బాధ్యతాయుతంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును పరిరక్షించడం అనేది ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం మాత్రమే కాదని, ఇది దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుకు సంబంధించిన విషయమని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఇప్పటికైనా ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఖయ్యూం డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు దక్కేలా చూడాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ఓటరు హక్కులను కాపాడటం, ప్రజల గొంతుకను గౌరవించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం వార్తను ఖండించిన యాదవ సంఘం అధ్యక్షుడు ఓరుపుల రాములు

ఇల్లంతకంట అక్టోబర్ 12(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల యాదవ సంఘం అధ్యక్ష ఎన్నిక చెల్లదు అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమవదని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ఓరుపుల రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 05 న 21 గ్రామాల అధ్యక్షులు, వారి గ్రామాల సభ్యులందరి సమక్షంలోనే నిబంధనల ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.ఎన్నిక పూర్తయిన తర్వాత కొంత మంది వ్యక్తులు జీర్ణించుకోలేక వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ఎన్నిక రద్దు అంటూ తప్పుడు కథనాలు పెట్టి ప్రచారం చేయడం సరికాదని, సోషల్ మీడియా ప్రచారాలను నమ్మవద్దని అందరి సహకారంతోనే నూతన కార్యవర్గ ఎన్నిక జరిగిందని, తెలిపారు,

## బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన మత్తడి పోచమ్మ అమ్మవారు

వేములవాడ,అక్టోబర్,12:ప్రజాజ్యోతి: వేములవాడ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ మత్తడి పోచమ్మ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్సవాల మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా



ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, కౌన్సిలర్లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు కూరగాయల కొమురయ్య, కౌన్సిలర్ లు కొండా శేఖర్ , తోట రాజు, సోసైటీ డైరెక్టర్ కూరగాయల ఆగయ్య బొందిల మహేష్, నామాల పోచెట్టి , కొండ కనకయ్య, మారం కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరస్వామివారిఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు

### రెండవరోజువైభవంగాపూజా కార్యక్రమాలు

వేములవాడ,అక్టోబర్,12:ప్రజాజ్యోతి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండో రోజైన అశ్వయుజ శుద్ధ విదియ (సోమవారం, తేది: 12-10-2026) రోజున అమ్మవారు భక్తులకు "బ్రహ్మచారిణీ అలంకారంలో" దర్శనమిచ్చారు. ప్రధానాలయంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తుల సౌకర్యార్థం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని మండపంలో అమ్మవారికి ప్రత్యేక దర్శనాలు మరియు పూజా ఏర్పాట్లు చేశారు.



ఉదయకాల పూజా కార్యక్రమాలు:ఉదయం గం. 5:30 నిమిషాల నుండి ప్రారంభమైన పూజా విశేషాలలో భాగంగా...శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం మరియు అర్చన నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా చేపట్టారు. శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారికి శ్రీ సూక్తం, దుర్గాసూక్తం, లలితా సహస్రనామ అష్టోత్తర నామ సహిత దేవీ చతుష్షష్ట్యోపచార పూజలు ఘనంగా జరిగాయి. అన్ని అనుబంధ ఆలయాలలో పరివార దేవతలకు అభిషేకాలు, అర్చనలు జరగడంతో పాటు ఉదయం పారాయణములు, జపములు, హోమములు నిర్వహించారు. సాయంత్రపు విశేష కార్యక్రమాలు:సాయంత్రం గం. 4:00 నుండి శ్రీమద్ దేవీభాగవత పురాణ ప్రవచనం కొనసాగింది. సాయంత్రం గం. 6:15 నుండి రాత్రి గం. 8:00 వరకు శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారికి శ్రీ సూక్తం, దుర్గాసూక్తం, లలితా సహస్రనామ అష్టోత్తరనామ సహిత దేవీ చతుష్షష్ట్యోపచార పూజ నిర్వహించారు. తదుపరి బ్రహ్మచారిణీ అలంకార పూజతో పాటు కన్యా, సువాసినీ పూజను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అందజేసి, పల్లకీసేవలో హరిహరుల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.

## ఉద్యోగ బాధ్యతలతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ఖమ్మం కీర్తిని జాతీయ స్థాయిలో చాటుతున్న హసీనా బేగం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** వృత్తి ధర్మం వేరు, వ్యక్తిగత అభిరుచులు వేరు అని సరిపెట్టుకోకుండా ఈ రెండింటిలోనూ అసాధారణ రీతిలో రాణించవచ్చని నిరూపిస్తున్నారు ఖమ్మం జిల్లా పట్టు పరిశ్రమల శాఖ జూనియర్ అసిస్టెంట్ హసీనా బేగం. ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, క్రీడలపై తన మక్కువను చాటుకుంటూ జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న ఆమె... నేటి యువతకు, ముఖ్యంగా మహిళలకు నిజమైన స్ఫూర్తి ప్రదాత.సాధారణ కుటుంబం నుండి అసాధారణ విజయాల వరకు ఒక సాధారణ కుటుంబంలో ఎండీ అన్వర్ ఖాన్, వహీదా బేగం దంపతుల ఏడో సంతానంగా జన్మించిన హసీనా బేగం, చిన్నప్పటి నుంచీ చదువుతో పాటు క్రీడలపై తీవ్రమైన ఆసక్తి కనబరిచారు. కుటుంబ ప్రోత్సాహం, తన పట్టుదలతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించినా తనలోని క్రీడాకారిణిని మాత్రం వదులుకోలేదు. విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో కఠిన సాధన చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.క్రీడా రంగంలో అద్భుత ప్రతిభ అథ్లెటిక్స్: తొలిసారిగా 800 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని, తన అద్భుత ప్రతిభతో స్వర్ణ పతకం సాధించి ప్రశంసలు అందుకున్నారు. బహుముఖ ప్రజ్ఞ: కేవలం పరుగు పందెమే కాకుండా, వాలీబాల్, కబడ్డీ వంటి టీమ్ గేమ్‌లలోనూ రాణించి జాతీయ స్థాయిలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. జాతీయ ప్రస్థానం: స్థానిక పోటీలకే పరిమితం కాకుండా, రాష్ట్ర స్థాయిని దాటి నేడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ఖమ్మం జిల్లా పేరును దేశవ్యాప్తంగా మారుమోగిస్తున్నారు. కృతజ్ఞతా భావమే విజయానికి సోపానం ఈ సందర్భంగా హసీనా బేగం మాట్లాడుతూ చిన్ననాటి నుండి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువులోనూ, ఆటల్లోనూ రాణించాను.వివాహం తర్వాత నా భర్త పూర్తి సహకారంతో ముందుకు సాగుతున్నాను. అలాగే, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి మధుసూదన్,జాయింట్ డైరెక్టర్ అనసూయ, క్రీడల శాఖ అధికారి సునీల్ రెడ్డి, తోటి ఉద్యోగస్తుల ప్రోత్సాహంతోనే ఈనాడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలిగాను. అందరి సహకారంతో భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించి, స్వర్ణ పతకం గెలుచుకుని వస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు.సమయం లేదంటూ క్రీడలకు,ఫిట్‌నెస్‌కు దూరమయ్యే నేటి తరానికి విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూనే ఇష్టమైన రంగాలలో విజయాలు సాధించవచ్చని హసీనా బేగం ఒక గొప్ప ఉదాహరణగా నిలిచారు. ఆమె మరిన్ని శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకుందాం

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలిసిన నూతన సీఐ సట్ల రాజు

♦ శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి – ఎమ్మెల్యే వెంకటరావు



**భద్రాచలం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఎమ్మెల్యే వెంకట్రావు నూతన సీఐ సట్ల రాజుకి తెలిపారు. ఇటీవల భద్రాచలం పట్టణ నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సట్ల రాజు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వెంకటరావుని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేశారు. పట్టణంలో శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజా సమస్యలు, పోలీసు శాఖ చేపట్టాల్సిన చర్యలపై ఇరువురూ చర్చించారు. నూతన సీఐ బాధ్యతల స్వీకరణ నేపథ్యంలో జరిగిన ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

### సింగరేణి కార్మికుల పక్షానే

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం: ఐఎన్టీయూసీ కోటి

♦ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సానుకూల స్పందన ♦ ఐఎన్‌టియుసి చర్చలతో కీలక అంశాలపై ముందడుగు



**సత్తుపల్లి అక్టోబర్12 (ప్రజా జ్యోతి)** ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో, సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో, యాజమాన్యంతో పలు కీలక అంశాలపై చర్చించారని సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వివరించారు.ప్రధానంగా 11 కీలక అంశాలపై చర్చలు జరిపించారుసింగరేణి లాభాల వాటా కార్మికులకు లాభాల వాటాను ప్రకటించి, వారి ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 15వ తేదీలోపు లాభాల వాటాకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలని చర్చించారు.మెడికల్ బోర్డులు అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు మెడికల్ బోర్డుల ద్వారా వైద్యపరమైన ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు సొంత ఇంటి పథకం కార్మికులకు సొంత ఇళ్లు కల్పిస్తామన్న ఎన్నికల హామీని అమలు చేసి, సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకాన్ని త్వరగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మికులకు పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించే అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.అటెండెన్స్ నేమ్స్ సమస్య కార్మికులకు సంబంధించిన అటెండెన్స్ నేమ్స్ సమస్యను పరిశీలించి, చర్చల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ కోర్టు, విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్న కోర్టు, విజిలెన్స్ కేసులను పరిశీలించి, సాధ్యమైన మేరకు మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. కోవిడ్ సమయంలో డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. కొత్త బొగ్గు గనుల కేటాయింపు సింగరేణి సంస్థ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు గనులను కేటాయించి, సంస్థ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.టీఎస్ జెన్కో, ట్రాన్స్కో బకాయిలు ఈ సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సింగరేణి విస్తరణ -- అనుబంధ పరిశ్రమలు బొగ్గు ఉత్పత్తితో పాటు సింగరేణి ఆదాయాన్ని పెంచేలా అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేయాలని, సంస్థ విస్తరణకు కొత్త అవకాశాలను కల్పించాలని కోరారు.గనుల్లో అవసరమైన సామగ్రి: వివిధ గనుల్లో అవసరమైన డ్రిల్ బిట్స్, భద్రతా సామగ్రి, స్పేర్ పార్ట్స్ తదితర పరికరాలను అందుబాటులో ఉంచాలని కోరారు. సామగ్రి కొరత లేకుండా చూసి, కార్మికులకు మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికారుల పి ఆర్ పి సింగరేణి అధికారులకు సంబంధించిన పెండింగ్ పనితీరు ప్రోత్సాహక బహుమతి చెల్లింపుల విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సంస్థ అభివృద్ధి, ఎన్నికల హామీల అమలే లక్ష్యంగా ఐ ఎన్ టి యు సి నిరంతరం కృషి చేస్తోందని కోటేశ్వరరావు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో, యాజమాన్యంతో చర్చలు కొనసాగిస్తూ, కార్మికులకు న్యాయంగా అందాల్సిన ప్రయోజనాలు సాధించేందుకు కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, పిట్ సెక్రటరీలు సీతారామ రాజు, నగేష్, జగదీష్, ఇక్బాల్, కేడం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలి

♦ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ♦ ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ముదిగొండ మండలం మల్లన్నపాలెం గ్రామానికి చెందిన ఎస్.కే. జాన్ బీ తన సదరం సర్టిఫికెట్‌లో తప్పుడు వివరాల కారణంగా దివ్యాంగుల పింఛన్ నిలిచిపోయిందని, తిరిగి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఈ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. పీడీఎస్‌యూ అధ్యక్షుడు టి. లక్ష్మణ్ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పేరుతో ముందస్తు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్న వేదాంత లెర్నింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దీనిపై పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం పట్టణానికి చెందిన ఎస్.కే. అఫ్సానా తాను ఎంబీఏ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, విద్యార్హతలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలపై పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి అధికారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురానున్న

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి

♦ కులమతాలకు అతీతంగా ధర్మమార్గంలో పయనించాలి
♦ ప్రజలందరికీ శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం కలగాలి
♦ ఆలయ నిర్మాణానికి భక్తులందరూ తమ వంతు సహకారం అందించాలి
♦ ఖమ్మంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ, శంకుస్థాపన
♦ ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ప్రధాన కారణం
♦ టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు
♦ ఆలయ నిర్మాణానికి పలువురు దాతల విరాళాల ప్రకటన













**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం శుభసూచకమని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు.సోమవారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం అల్లీపురంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి భూమి పూజ,శంకుస్థాపన నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య హోమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో శ్రీవారి భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., కొత్తగూడెం, సత్తుపల్లి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, మట్టా రాగమయి దయానంద్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,తదితరులు పాల్గొన్నారు.శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో శుభప్రదమని అన్నారు.దేశంలో ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా రైతులు, కుమ్మరులు సహా అన్ని వర్గాల ప్రజలు ముందుగా భగవంతుడిని స్మరించుకుని తమ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. భగవంతుడిని స్మరించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రస్తుత టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు టెలివిజన్ మాధ్యమం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఖమ్మం నగరానికి విచ్చేసేందుకు నేడు తొలి అడుగు పడిందని అన్నారు. ఆశ్వయుజ మాసం సోమవారం ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి శంకుస్థాపన జరగడం దైవ సంకల్పమని పేర్కొన్నారు. స్వామివారు ఖమ్మం నగరాన్ని పవిత్రం చేసేందుకు స్వయంగా ఇక్కడకు వస్తున్నారని, ప్రజలందరికీ ఆశీస్సులు అందించనున్నారని తెలిపారు.

**శ్రీవారి అలంకార విశేషాల్లో అంతర్లీనమైన ఆధ్యాత్మిక సందేశం**

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వర స్వామివారి అలంకార సంప్రదాయానికి సంబంధించిన విశేషాలను వివరించారు. సుమారు వెయ్యి సంవత్సరాల క్రితం రామానుజాచార్యుల వారి కాలంలో ఏర్పాటైన సంప్రదాయం ప్రకారం, వారంలోని వివిధ రోజుల్లో స్వామి వారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహించే విధానం కొనసాగుతోందని తెలిపారు.ఈ సంప్రదాయాల వెనుక భగవంతుని ఆరాధన,ఆధ్యాత్మిక భావన,భక్తుల విశ్వాసం ఉన్నాయని తెలిపారు.ఆశ్వయుజ మాసం సోమవారం నాడే శ్రీనివాసుడు భూమిపై అడుగుపెట్టారని, అదే ఆశ్వయుజ మాసం సోమవారం నాడు ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి శంకుస్థాపన జరగడం దైవ సంకల్పమని ,స్వామివారి అనుగ్రహానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**వసుధైక కుటుంబ భావన మన ధర్మానికి మూలం**

మన దేశం, మన ధర్మం ప్రపంచానికి ఆదర్శమని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి అన్నారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరిపై ఎలాంటి భేదభావాలు లేకుండా భగవంతుని అనుగ్రహం ఉండాలని కోరుకోవడం భారతీయ సంస్కృతిలోని గొప్ప లక్షణమని పేర్కొన్నారు. అందరూ బాగుండాలని కోరుకునే వసుధైక కుటుంబ భావన మన ఆశయమని తెలిపారు. శ్రీరాముడు బోయవాడిని,శబరిని, పక్షి రూపంలో ఉన్న జటాయువును,విభీషణుడిని కరుణించిన విషయాలను ప్రస్తావిస్తూ, భగవంతుని దృష్టిలో భక్తి, మంచి మనసు,ధర్మబద్ధమైన జీవనానికి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు.పదిమందికి మేలు జరగాలని కోరుకునే వారందరూ మనవారేనని, ఇతరులకు హాని కలగాలని కోరుకునే వారు శత్రువులుగా మారుతారని అన్నారు. కృష్ణుడిని ఆరాధించేవారు మనకు మిత్రులు, ద్వేషించేవారు శత్రువులు అనే భావనను బోధాదేవి చెప్పినట్లు ప్రస్తావిస్తూ,మన మంతా ఇదే ధర్మసూత్రాన్ని అనుసరించాలని సూచించారు.వేదాలు బోధించిన సన్మార్గాన్ని ప్రోత్సహించే ప్రతి ఒక్కరూ కులాలకు అతీతంగా మనకు మిత్రులేనని తెలిపారు.కులాల ఆధారంగా విడిపోకుండా,మనమందరం ఒకే భగవంతుని సంతానమని, ఒకే భూమాతకు చెందినవారమని గుర్తించాలని అన్నారు. మనందరికీ ఉమ్మడి గుర్తింపుగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఉండాలని ఆకాంక్షించారు.ధర్మ పరిరక్షణకు ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు,ప్రజలందరూ ధర్మమార్గాన్ని అనుసరించేలా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రేరణ నిస్తుందని శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి తెలిపారు.ఆలయాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, ధర్మం, మానవత్వం, పరస్పర సహకారం, సమాజ శ్రేయస్సు వంటి విలువలను ప్రజల్లో పెంపొందించే కేంద్రాలుగా నిలవాలని అన్నారు.శ్రీరాముడు,శ్రీ వేంకటేశ్వర స్వామి మధ్య విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉందని పేర్కొన్నారు. భగవంతుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, సమాజంలో సద్భావన, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు.ప్రతి భక్తుడు ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావాలి.ఖమ్మంలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భక్తులందరూ తమ వంతు సహకారం అందించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా విరాళాలు అందించాలని, ప్రతి భక్తుడు ఒక ఇటుక అందించినా ఆలయ నిర్మాణంలో భాగస్వామి అయినట్లేనని అన్నారు.టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నేతృత్వంలో త్వరలోనే సుందరమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆలయం ఖమ్మం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచి, భక్తులకు స్వామివారి సేవలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు.శ్రీ వేంకటేశ్వర స్వామి ఖమ్మం నగరానికి విచ్చేసి ప్రజలందరినీ ఆశీర్వదిస్తున్నారని, ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులందరూ భాగస్వాములు కావాలని శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి కోరారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామికి, ఆలయ నిర్మాణానికి అనుమతి మంజూరు చేసిన టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడుకు, టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.శ్రీరాముడి ఆశీస్సులతో భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని,ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో సోమవారం ఖమ్మంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తయి ఈ ప్రాంతం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఖమ్మం ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల కృషి కీలకం**

టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ ఖమ్మంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ప్రారంభం కావడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ప్రధాన కారణమని అన్నారు.చిన్నతనంలో విక్రమార్కుడి గురించి చదువు కున్నామని,ప్రస్తుతం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూపంలో అలాంటి వ్యక్తిత్వాన్ని చూస్తున్నామని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని,రాబోయే ఏడాది కాలంలో ఐదు వేల ఆలయాలను నిర్మించాలనే ప్రణాళిక ఉందని తెలిపారు.అలిపిరి వద్ద రూ. 2,700 కోట్లతో సమగ్ర టౌన్‌షిప్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని, రద్దీ సమయాల్లో సుమారు 20 వేల మందికి వసతి కల్పించేలా ఈ టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పశ్చిమ బెంగాల్,అస్సాం,తెలంగాణ,తమిళనాడు, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణం జరుగుతోందని తెలిపారు.తెలంగాణలో ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ తర్వాత ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి అనుమతి లభించిందని, కరీంనగర్‌లోనూ త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.టీటీడీ నిబంధనల ప్రకారం స్థానిక ఆలయ నిర్మాణానికి 25 శాతం నిధులను స్థానిక భక్తులు సమకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. ఖమ్మంలో సుమారు రూ.100 కోట్ల విలువైన భూమిని టీటీడీకి కేటాయించినందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఆలయ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తి చేస్తాం టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్ మాట్లాడుతూ వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి అనే శ్లోకం శ్రీ వేంకటేశ్వర స్వామి మహిమను తెలియజేస్తుందని అన్నారు.టీటీడీ నమూనాలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఖమ్మంలో నిర్మితం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా భూమి పూజ జరగడం మరింత విశేషమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర రాజధానులతో పాటు ముఖ్యమైన పట్టణాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టీటీడీ చర్యలు తీసుకుంటోందని అన్నారు. భక్తుల సహకారంతో ఖమ్మం ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం ఆలయ నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన దాతల వివరాలను మంత్రి వెల్లడించారు. ఎంపీ బండి పార్థసారథి రెడ్డి రూ.60 లక్షలు,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.50 లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు రూ.25 లక్షలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో భోజన ఏర్పాట్లు చేసిన వ్యక్తి కూడా ఆలయ నిర్మాణానికి అదనంగా రూ.11 లక్షలు విరాళంగా అందించారు.విరాళాలు ప్రకటించిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామిపై భక్తి,విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు అందించి ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ప్రజా ప్రతినిధులు రాయల నాగేశ్వర రావు, విద్యుత్, ఆర్ అండ్ బి,రెవెన్యూ,దేవాదాయ,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అక్రమాలపై ఢిల్లీలో నిరసన

### రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది
### డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి

హన్మకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 12, (ప్రజా జ్యోతి): రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాత వైఖరిని నిరసిస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో నిర్వహించిన పార్లమెంట్–సుప్రీంకోర్టు మార్చ్‌లో ఆయన పాల్గొన్నారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేల పిలుపు మేరకు తెలంగాణ నుంచి కాంగ్రెస్







శ్రేణులు నిరసన కార్యక్రమానికి తరలివచ్చాయి. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని విమర్శించారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఢిల్లీలో నిరసన ప్రదర్శనకు పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేసినప్పటికీ కాంగ్రెస్ శ్రేణులు వెనక్కి తగ్గలేదని ఇనగాల పేర్కొన్నారు. 24 అక్బర్ రోడ్ నుంచి సుప్రీంకోర్టు వైపు సాగిన మార్చ్‌లో పాల్గొన్న ఆయన.. బరాఖంబ మెట్రో స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.హనుమకొండ జిల్లాలోనూ ఓటర్ల జాబితా సవరణలపై గతంలో పలు అక్రమాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టామని ఇనగాల తెలిపారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎన్నికలపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలిసిన నూతన సీఐ సట్ల రాజు

### శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
### ఎమ్మెల్యే వెంకటరావు

భద్రాచలం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి): భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఎమ్మెల్యే వెంకట్రావు నూతన సీఐ సట్ల



రాజుకి తెలిపారు. ఇటీవల భద్రాచలం పట్టణ నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సట్ల రాజు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వెంకటరావుని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేశారు. పట్టణంలో శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజా సమస్యలు, పోలీసు శాఖ చేపట్టాల్సిన చర్యలపై ఇరువురూ చర్చించారు. నూతన సీఐ బాధ్యతల స్వీకరణ నేపథ్యంలో జరిగిన ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఆదివాసీ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలి

### మారుమూల గ్రామాలకు ప్రభుత్వ సేవలు చేరాలి
### కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రంజనా చోప్రా

భద్రాచలం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి): ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు



చేయడంతోపాటు, మారుమూల గిరిజన గ్రామాలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రంజనా చోప్రా అధికారులకు సూచించారు. సోమవారం వీడియో సమావేశం ద్వారా రాష్ట్రాల వారీగా గిరిజన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అమలు, ఆది సేవా కేంద్రాల ఏర్పాటు, ఆది కర్మయోగి వాలంటీర్ల గుర్తింపు, నమోదు, ఐటీడీఏల అభివృద్ధి ప్రణాళికలు, గిరిజనుల జీవనోపాధుల మెరుగుదలపై చర్చించారు. ఆది సేవా సమయ్, ఆది సేవా దిన్ కార్యక్రమాల నిర్వహణ, శిక్షణ కోర్సుల నమోదు సులభతరం, ప్రభుత్వ పథకాల సమన్వయం, రాణి దుర్గావతి ఆదివాసీ మహిళా సమ్మేళనం నిర్వహణపై పలు సూచనలు చేశారు. అర్హులైన గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా, మారుమూల ప్రాంతాల్లోనూ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు కార్యాచరణ చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజు, పీవీటీజీ అధికారి గన్యా, సిబ్బంది కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రబీలో వరి సాగు వద్దు.. ఆరుతడి పంటలే ముద్దు!

### ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ముప్పు.. రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచన

హన్మకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి): ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రబీ



సీజన్‌లో రైతులు వరి సాగు చేయకుండా, నీటి వినియోగం తక్కువగా ఉండే స్వల్పకాలిక ఆరుతడి పంటలను సాగు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. నీటి లభ్యత తగ్గే అవకాశాలున్నందున ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించాలని పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఉప ముఖ్యమంత్రి రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని జిల్లాల్లోని రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులతో మాట్లాడారు. దామెర మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బిందు సేద్యంతో పామాయిల్ తోటలు, కూరగాయలు, ఇతర స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటల నిర్మాణం, బోరుబావుల రీఛార్జి పనులు చేపట్టి జలవనరులను సంరక్షించాలన్నారు. రాష్ట్రంలో 315 మండలాల్లో వర్షపాతం తక్కువగా నమోదైందని, త్వరలో కరువు మండలాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా విషయంలో సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, భూగర్భ జలాల పరిస్థితిపై అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు.

**ఆరుతడి పంటలతోనే మేలు:**

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు తగ్గుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచి కల్పన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. శేషాద్రి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, డీఆర్‌డీవో మేన శ్రీను, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఎంపీడీవో కల్పన, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### త్వరలోనే కరువు మండలాల

# ప్రకటన



మొదటిపేజీ తరువాయి..

ఆయన, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లోని రైతులు, అధికారులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షపాతం తగ్గి నీటి లభ్యత గణనీయంగా తగ్గుతుందని హెచ్చరించారు. కాబట్టి నీటిని పొదుపుగా వినియోగించాలని, బిందు సేద్యం ద్వారా పామ్ తోటలు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే మంచిదని సలహా ఇచ్చారు. వరి వంటి నీటి అవసరం ఎక్కువైన పంటలు సాగు చేస్తే తాగునీటి సమస్య తీవ్రమవుతుందన్నారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్వెల్స్ రీఛార్జ్ వంటి పనులు చేపట్టి జలవనరులను కాపాడుకోవాలని కోరారు. రాష్ట్రంలో 315 మండలాల్లో వర్షపాతం తక్కువగా నమోదైందని, త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తామని చెప్పారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు రాకుండా ఇప్పటి నుంచే నీటిని జాగ్రత్తగా వాడాలని సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ వాటర్ లెవెల్ నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతులు ప్రభుత్వ సలహాలు పాటించి, నీటిని పొదుపుగా వినియోగిస్తే ఈ కష్టకాలం సులభంగా దాటవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శా ఖ మంత్రి మాట్లాడుతూ ఎ ల్ నినో ప్రభావంతో జలాశ యాల్లో, చెరువుల్లో నీటి మ ట్టాలు తగ్గే సూచనలు ఉ న్నందున రైతులు అధైర్య ప డకుండా ముందస్తు జాగ్రత్త లు పాటించాలని కోరారు. అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటల కంటే, త క్కువ నీటితో ఎక్కువ దిగు బడి ఇచ్చే ఆరుతడి పంట లు, ప్రత్యామ్నాయ పంట లు (వరికి బదులుగా ఆయి ల్ పామ్, పత్తి, మినుము లు, పెసర్లు, వేరుశనగ, కం దులు వంటి పంటలు) సా గు చేయడం శ్రేయస్కరమని స్పష్టం చేశారు. బోరుబావు లు, బావుల కింద మాత్రమే ఆధారపడి ఎక్కువగా వరి సాగు చేసే రైతులు నీటి ల భ్యతను అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవాలని సూ చించారు. రైతులకు అవస రమైన ప్రత్యామ్నాయ పంట ల విత్తనాలు, రుణాలు, డ్రి ప్ పరికరాలను ప్రాధాన్యతా క్రమంలో సిద్ధంగా ఉంచాల ని వ్యవసాయాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశా రు. గ్రామ స్థాయిలో రైతుల కు అవగాహన సదస్సులు నిర్వహించి, వాతావరణ స లహాలకు అనుగుణంగా సా గు చేపట్టేలా ప్రోత్సహించా లని పేర్కొన్నారు.

ప్రభుత్వం అన్ని వేళలా రైతులకు అం డగా ఉంటుందని, అధికారు ల సూచనలు పాటిస్తూ నీటి కొరత ముప్పు నుంచి పంట లను కాపాడుకోవాలని కోరా రు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఎల్ నినో పరి స్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచర ణ ప్రణాళికను సిద్ధం చేసిం దని తెలిపారు. మండలాల వారీగా నీటి లభ్యత, వాతా వరణ వివరాలను వ్యవ సా య విస్తరణ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రై తులకు తెలియజేస్తామని వెల్లడించారు. అంతేకాకుం డా, బిందు, తుంపర సేద్యం వంటి ఆధునిక నీటి యాజ మాన్య పద్ధతులను విని యోగించి ప్రతీ నీటి బొట్టు ను సమర్థవంతంగా వాడు కోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తాగు, సాగు నీటి ఎద్దడి త లెత్తకుండా ముందస్తు ప్రణా ళికలతో పటిష్ట చర్యలు తీ సుకుంటున్నామని భరోసా కల్పించారు. రైతులు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని, వ్యవసాయాధి కా రుల సలహాలతో నీటి లభ్య తను బట్టి ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూచించా రు. జిల్లా యంత్రాంగం రైతు ల వెంటే ఉంటుందని, ప్రతి రైతుకు అవసరమైన సాంకే తిక సహకారం, సలహాలు అందించేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తాయని స్పష్టం చేశారు.

### ముగిసిన జంతర్ మంతర్

# శకం..

మొదటిపేజీ తరువాయి..

బురారీ మైదాన్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్‌లను నిరసన ప్రదేశాలుగా ఎంపిక చేశారు. వీటిలో రామ్‌లీలా మైదాన్ మధ్య ఢిల్లీలో ఉండగా, బురారీ మైదాన్ ఉత్తర ఢిల్లీలో ఉంది. సీబీడీ గ్రౌండ్ తూర్పు ఢిల్లీలో ఉంది. ఈ మూడు ప్రాంతాల్లో ఆందోళనలు నిర్వహించేందుకు అనుసరించాల్సిన విధివిధానాలు, నిబంధనలతో కూడిన ప్రత్యేక ప్రామాణిక నిర్వహణ మార్గదర్శకాలను (ఎస్‌వోపీలు) త్వరలో విడుదల చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నిర్ణయం 2022 ఏప్రిల్ 28న జారీ చేసిన పాత స్టాండింగ్ ఆర్డర్‌కు పాక్షిక సవరణగా అమల్లోకి వచ్చింది. గతంలో జంతర్ మంతర్ రాజకీయ నిరసనలు, ప్రజా సమస్యలపై ఆందోళనలు, వివిధ సంఘాల ఉద్యమాలకు ప్రధాన కేంద్రంగా ఉండేది. తాజా మార్పుతో ఆ ప్రదేశం అధికారిక నిరసన వేదికల జాబితా నుంచి తొలగిపోయింది.ఎన్నికల సంఘం వ్యవహారాలు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై ప్రతిపక్షాలు నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కూడా ఇదే అంశాలపై జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహించేందుకు అనుమతి కోరింది. అక్టోబర్ 10న చేపట్టాలనుకున్న తమ నిరసనకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారని సీజేపీ తెలిపింది. నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేయకపోవడమే ఇందుకు కారణమని పోలీసులు పేర్కొన్నారు. దీంతో సోమవారం సీజేపీ కార్యకర్తలు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిరసనకు అధికారిక అనుమతి ఇవ్వాలని కోరారు. తమ ఆందోళనకు సంబంధించిన తేదీ, సమయాన్ని 24 గంటల్లోగా తెలియజేయాలని పోలీసులకు గడువు విధించారు. నిరసన వేదికల మార్పునకు సుప్రీంకోర్టు చేసిన సూచనలు కూడా నేపథ్యంగా నిలిచాయి. అక్టోబర్ 9న ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కలిసి, జంతర్ మంతర్‌కు ప్రత్యామ్నాయంగా మెరుగైన సదుపాయాలున్న ప్రదేశాన్ని గుర్తించాలని కేంద్రం, ఢిల్లీ అధికారులకు సూచించింది.నిరసనల్లో పాల్గొనేవారికి తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని ధర్మాసనం పేర్కొంది. అదే సమయంలో ప్రజల ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలగకుండా, ప్రజా భద్రత, అత్యవసర సేవలకు ఆటంకం ఏర్పడకుండా చూడాలని స్పష్టం చేసింది. ప్రత్యామ్నాయ ప్రదేశం గుర్తింపుపై న్యాయస్థానం చేసిన సూచనలను సంబంధిత అధికారులకు తెలియజేస్తానని కేంద్రం, ఢిల్లీ పోలీసుల తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. ఈ పరిణామాల మధ్య, జంతర్ మంతర్ స్థానంలో కొత్త వేదికల ఎంపికతో ఢిల్లీలో నిరసనల నిర్వహణకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.

కాగా ఒకప్పుడు ఆకాశంలోని గ్రహాల గమనాన్ని, కాలాన్ని లెక్కించడానికి కట్టిన చరిత్రాత్మక కట్టడం అది. కానీ కాలక్రమేణా ప్రజల బాధలు, సమస్యలను పాలకులకు వినిపించే శక్తిమంతమైన నిరసనల వేదికగా మారిపోయింది. అదే దేశ రాజధానిలోని జంతర్ మంతర్. ప్రభుత్వంపై తమకున్న అసంతృప్తిని లేదా డిమాండ్లను



దేశవ్యాప్తంగా చాటిచెప్పాలనుకునే కోట్లాది మంది ప్రజల ఆశల చిరునామా ఇది. గడిచిన కొన్ని దశాబ్దాలుగా భారత ప్రజాస్వామ్య చరిత్రలో జరిగిన ఎన్నో చరిత్రాత్మక నిరసనలకు ఈ ప్రాంగణమే సజీవ సాక్ష్యంగా నిలిచింది. దేశవ్యాప్తంగా అవినీతికి వ్యతిరేకంగా ఒక విప్లవమే సృష్టించిన అన్నా హజారే నిరాహార దీక్షల నుంచి దేశాన్ని కుదిపేసిన నిర్భయ ఉదంతంపై యావత్ భారతావని గర్జించిన ఆందోళనల వరకు– ఇటీవల నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో విద్యార్థుల ఉద్యమాల వరకు ఎన్నో ప్రజా నిరసనలను, ప్రజాస్వామ్య గొంతుకలను ఈ వేదిక దగ్గరుండి చూసింది. అలా ఏళ్లుగా ప్రజాస్వామ్య పోరాటాలు, చారిత్రక ఉద్యమాలు, సామాన్యుల గొంతుకకు కేంద్రంగా నిలిచిన ప్రముఖ నిరసన వేదిక జంతర్ మంతర్ శకం ముగిసిపోయింది. స్వాతంత్ర్యానంతరం దశాబ్దాల పాటు దిల్లీలో రాజకీయ ర్యాలీలు, నిరసనలకు ఇండియా గేట్ సమీపంలోని 'బోట్ క్లబ్' లాన్‌లే ప్రధాన వేదికలుగా ఉండేవి. పార్లమెంట్ భవనం, ప్రభుత్వ అత్యున్నత కార్యాలయాలకు అతి సమీపంలో ఉండటంతో ఇక్కడ అప్పట్లో ఆందోళనలు ఉద్ధృతంగా జరిగేవి. అయితే 1988లో రైతు నేత మహేంద్ర సింగ్ టికాయత్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో జరిగిన రైతు ఆందోళనలతో దిల్లీ నడిబొడ్డున ట్రాఫిక్ నిలిచిపోవడం, భద్రతా సమస్యలు తలెత్తడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. 1990ల ప్రారంభంలో రాజ్‌పథ్ (నేటి కర్తవ్యపథ్) పరిసరాల్లో నిరసనల కోసం వేసిన టెంట్లను ప్రభుత్వం తొలగించింది. ఇక్కడ కూడా నిరసనలు పూర్తిగా నిషేధించారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాన్ని వెతుక్కున్న ఆందోళనకారులు క్రమంగా కన్నాట్ ప్లేస్ సమీపంలోని జంతర్ మంతర్ ప్రాంతంవైపు మళ్లారు. అప్పటినుంచి అంటే 1993 నాటికి ఇదే దేశ రాజధానిలో ప్రధాన నిరసన కేంద్రంగా అవతరించింది. జంతర్ మంతర్ ప్రదేశానికి సంబంధించి పెద్ద చరిత్రే ఉంది. 18వ శతాబ్దంలో ఖగోళ వస్తువులను, వింతలను, గ్రహాలు, కాల గమనాన్ని పరిశీలించడం కోసం మహారాజా సవాయ్ జైసింగ్ ×× నిర్మించిన ఈ ఎత్తైన రాతి కట్టడాల ప్రదేశమే జంతర్ మంతర్. ఈ చారిత్రక ప్రదేశం కాలక్రమేణా పాలకులపై ప్రజలకున్న వ్యతిరేకతను వ్యక్తపరిచే వేదికగా మారింది. ఇక్కడే ఎన్నో చారిత్రక ఉద్యమాలు రూపుదిద్దుకున్నాయి. అవినీతి నుంచి మహిళల భద్రత వరకు, రైతుల సమస్యల నుంచి పరీక్షల నిర్వహణలో అక్రమాల ఆరోపణల వరకు ఎన్నో అంశాలపై ప్రజలు ఇక్కడే గళమెత్తారు. ఇక్కడికి వచ్చిన జనసమూహాలే కాకుండా, వారు లేవనెత్తిన సమస్యలు, అధికారులను జవాబుదారీగా నిలబెట్టాలన్న డిమాండ్లు కూడా ఈ ప్రదేశానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి.

## సౌదీ అరేబియాపై హౌతీల భీకర దాడి

మొదటిపేజీ తరువాయి..

సౌదీ ప్రభుత్వం వెల్లడించింది. దాడుల వల్ల విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌లో చెలరేగిన మంటలను అదుపు చేసినట్లు పేర్కొంది. మరోవైపు సౌదీ ఇంధన దిగ్గజం అరామ్‌కోకు చెందిన రెండు కేంద్రాలపై కూడా దాడులు చేసినట్లు హౌతీలు ప్రకటించుకున్నారు. గడచిన దశాబ్దకాలంలో సౌదీ భూభాగంపై జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఆదివారం హౌతీలు చేసిన దాడి ఒకటి. యెమెన్‌లో అంతర్యుద్ధం జరుగుతుండగా, అక్కడ ఉన్న ప్రభుత్వానికి సౌదీ అరేబియా సైనిక మద్దతు ఇస్తోంది. ఈ క్రమంలోనే హౌతీలు దాడులు చేయడం గమనార్హం. గత 24 గంటల్లో సౌదీలోని విమానాశ్రయంతోపాటు పలు ప్రాంతాలపై తాము దాడులు చేసినట్లు హౌతీ రెబల్స్ ఆదివారం ప్రకటించారు. అంతేకాదు సౌదీ రాజధానిలోని రవాణా కేంద్రాలను తమ దళాల యుద్ధక్షేత్రంగా అభివర్ణించారు. వాటిపై ఇంకా దాడులు కొనసాగిస్తామని హెచ్చరించారు. అలా ప్రకటించిన కొద్ది గంటలకే కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఓ క్షిపణి తాకిందని, అక్కడ మంటలు చెలరేగాయని సౌదీ సంకీర్ణ దళాలు వెల్లడించాయి. మరో క్షిపణిని గాల్లోనే తమ దళాలు అడ్డుకున్నాయని పేర్కొంది. దమ్మామ్‌లోని కింగ్ ఫహద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపై కూడా హౌతీలు దాడి చేయగా, ఒక డ్రోన్‌ను తాము కూల్చేశామని తెలిపింది. అలాగే సోమవారం తెల్లవారు జామున, దక్షిణ సౌదీ నగరంలోని ఖమీస్ ముషైత్ సైనిక స్థావరం వైపు దూసుకొచ్చిన హౌతీ బాలిస్టిక్ క్షిపణిని కూడా అడ్డుకుని, దానిని నాశనం చేసినట్లు పేర్కొంది.గత గురువారం హౌతీలు సౌదీ చమురు కేంద్రాలు, ఎర్రసముద్రంలోని చమురు ట్యాంకర్లపై దాడులు చేశారు. ఆ ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారు. కాగా శనివారం చేసి దాడిని సౌదీ 'పూర్తి స్థాయి యుద్ధ నేరం'గా అభివర్ణించింది. దీనికి తాము గట్టిగా సమాధానం ఇస్తామని ప్రతిజ్ఞ చేసింది. "వాస్తవానికి సౌదీ అరేబియా తన రక్షణ రంగం కోసం బిలియన్ల కొద్దీ నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, హౌతీల దాడులు జరుగుతూనే ఉన్నాయి.సౌదీ వైమానిక రక్షణ దళాలు కొన్ని హౌతీ క్షిపణి, డ్రోన్ దాడులను అడ్డుకోగలుగుతున్నాయి. కానీ సౌదీ అరేబియా భౌగోళికంగా చాలా పెద్ద దేశం. అందువల్ల అన్ని వైపులా నిరంతరం రక్షించుకోవడం అసాధ్యం" అని ఒట్టావా విశ్వవిద్యాలయానికి చెందిన భద్రతా విశ్లేషకుడు థామస్ జునో అన్నారు.మరోవైపు ఆదివారం హౌతీల నియంత్రణలో ఉన్న యెమెన్ లోని సనా గవర్నరేట్‌పై సౌదీ దళాలు దాడులు చేశాయి. ఈ విషయాన్ని హౌతీ మీడియా ధ్రువీకరించింది. ఈ దాడుల్లో ఒక పౌరుడు మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారని హౌతీ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ దాడుల అనంతరం హౌతీ సైనిక ప్రతినిధి యహ్యా సరి టెలివిజన్ ద్వారా సందేశం విడుదల చేశారు. ఈ వరుస దాడులకు తామే బాధ్యత వహిస్తోన్నట్లు ప్రకటించారు. సౌదీ అరేబియాలోని విమానాశ్రయాలు ఇకపై ఎంత మాత్రం కూడా సురక్షితం కాదని, విమాన సంస్థలు, ప్రయాణికులు, విమానాశ్రయ సిబ్బంది.. సౌదీ వైమానిక కేంద్రాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యెమెన్‌లో సౌదీ అరేబియా చేపట్టిన సైనిక చర్యలు నిలిపివేయకపోతే రాబోయే రోజుల్లో మరింత తీవ్రమైన దాడులు ఉంటాయని స్పష్టం చేశారు. యెమెన్ ఎర్రసముద్ర తీరప్రాంతాల్లో హౌతీలు వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం వల్ల సౌదీ అరేబియా ఈ సైనిక చర్యలను చేపట్టాల్సొచ్చింది. రాజధాని సనా, సాదా వంటి హౌతీ స్థావరాలపై సౌదీ కూటమి బలగాలు 24 గంటల్లో 124 వైమానిక దాడులు జరిపినట్లు హౌతీలు వెల్లడించారు. తమపై జరుగుతున్న సైనిక చర్యలకు ప్రతిస్పందనగానే, సౌదీ అరేబియాకు చెందిన కీలక మౌలిక సదుపాయాలు, రవాణా వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని తాము ఈ ప్రతిదాడులు జరుపుతున్నట్లు స్పష్టం చేశారు.

## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?

మొదటిపేజీ తరువాయి..

ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు. దేవాదుల, కల్వకుర్తిలో నీళ్లు లిఫ్ట్ చేసి ఉంటే కరవే ఉండేది కాదని హరీశ్‌రావు తెలిపారు. ఎల్‌నినో ఉందని ముందే తెలిసినా నీళ్లు లిఫ్ట్ చేసి పెట్టుకోలేదని విమర్శించారు. ఎల్‌నినో ఉందని ముందే తెలిసి మిగిలిన రాష్ట్రాలు విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నాయని తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967